# ఘన్‌పూర్ ఎన్నికల్లో గెలిచిన కాంగ్రెస్



వివరాలు మెయిన్‌లో...

ప్రజాపక్షం

జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

శనివారం 14 | ఫిబ్రవరి, 2026 | పేజీలు :08

# మహాశివరాత్రి వేడుకలకు
# కాళేశ్వరం ఆలయం ముస్తాబు



ముఖ్య అతిథిగా హాజరు కానున్న రాష్ట్ర ఐటి,పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు

**ప్రజాపక్షం/కాళేశ్వరం:**జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన కాళేశ్వరం శైవ క్షేత్రంలో నేటి శనివారం నుండి సోమవారం వరకు మూడు రోజుల పాటు మహాశివరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా జరుగనున్నాయి.మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఆదివారం తెలుగు రాష్ట్రాలతో పాటు పొరుగున ఉన్న మహారాష్ట్ర, చత్తీస్ గడ్ లోని వివిధ ప్రాంతాల నుండి క్షేత్రానికి భారీ సంఖ్యలో తరలి వచ్చే భక్తుల తాకిడి పెరగనుంది. ఆలయంలోకాళేశ్వర ముక్తీశ్వర స్వామి సర్వ దర్శనాలకు భక్తుల రద్దీ తట్టుకునే విధంగా ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేసారు. ఆలయ రాజ గోపురాలతో పాటు ప్రా కారం చుట్టూ మిరుమిట్లు గొలిపే విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయగా భక్తులు సేదదీరేందుకు ఆలయ పరిసరాల్లో టెంట్లు, షామియానాలు ఏర్పాటు చేసారు.

**క్షేత్రంలో ప్రత్యేక ఏర్పాట్లు**

మహాశివరాత్రి వేడుకల సందర్భంగా క్షేత్రంలో సంబంధిత శాఖల ఆద్వర్యంలో భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు చేసారు. క్షేత్రం లోని ఆలయం పరిస రాల నుండి గోదావరి పుష్కర ఘాట్ తీరం వరకు తాగునీటి సౌకర్యం,ఉచిత వైద్య కేంద్రాలు, రహదారుల వెంట పారిశుద్ధ్య నిర్వహణ,గోదావరి తీరం వద్ద మహిళల కోసం ప్రత్యేక తాత్కాలిక దుస్తుల మార్పిడి గదులు,మరుగుదొడ్లు,చలువ పందిళ్ళు,షవర్స్ ఏర్పాటు చేస్తున్నారు. గోదావరి తీరంలో పుణ్య స్నానాలు ఆచరించే భక్తులు లోతు ప్రమాదాలకు గురికాకుండా రెస్క్యూటీం ఎప్పటికప్పుడు భక్తులను అప్రమత్తం చేస్తూ పర్యవేక్షించనున్నారు. క్షేత్రానికి తరలి వచ్చే భక్తుల వాహనాలకు ట్రాఫిక్ నియంత్రణ చర్యలో భాగంగా పలు పార్కింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసి మహాశివ రాత్రి ఉత్సవాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పోలీసుల ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు నిర్వహించేందుకు ఏర్పాట్లు కొనసాగుతున్నాయి.

**మహాశివరాత్రి పర్వకాలం సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు**

మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఆదివారం దేవస్థానం ఆధ్వర్యంలో ఆలయ అధికారులు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టనున్నారు.మహాశివరాత్రి పర్వదినం వేడుకల్లో భాగంగా ఆదివారం సాయంత్ర 4 గంటలకు ఆలయ ప్రాంగణంలో శుభానంద,ముక్తీశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం వేడుకలు అంగరంగ వైభవంగా జరిపేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. సాయంత్రం 7 గంటలకు సరస్వతి పుష్కర ఘాట్ వద్ద త్రివేణి సంగమ తీరంలో స్వామి వారి ఉత్సవ మూర్తులను ప్రత్యేక హంస వాహనంపై తెప్పోత్సవం వేడుకల నిర్వహణకు భారీ ఏర్పాట్లు కొనసాగుతున్నాయి. ఆలయంలో రాత్రి 8 గంటల నుండి హరికథ కాలక్షేపం,కూచిపూడి, భరత నాట్యం తదితర సాంస్కృతిక కార్యక్రమాల ఏర్పాట్లు చేపట్టారు. ఆలయంలో అర్ధరాత్రి 12 గంటలకు స్వామి వారి లింగోద్భవ పూజలు కొనసాగనున్నాయి. స్వామి వారి కళ్యాణమహోత్సవం వేడుకలకు హాజరు కానున్న మంత్రి దంపతులు శుభానంద, ముక్తీశ్వర స్వామి వారి కళ్యాణమహోత్సవం వేడుకల్లో పాల్గొనేందుకు రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆయన సతీమణి దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్ దంపతులు ముఖ్య అతిథిగా హాజరు కానున్నారు.

# స్టేషన్ ఘనపూర్‌లో కడియం మార్క్

మున్సిపాలిటీ అభివృద్ధికే ప్రజలు ఓటు :వరంగల్ ఎంపి కడియం కావ్య

**ప్రజాపక్షం/హనుమకొండ :** స్టేషన్ ఘనపూర్ మున్సిపల్ ఎన్నికల్లో ఘనవిజయం సాధించిన వార్డు సభ్యులకు వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ భారీ మెజారిటీతో విజయం సాధించడం సంతోషకరమని ఎంపీ అన్నారు. స్టేషన్ ఘనపూర్ గడ్డ కాంగ్రెస్ అడ్డా అని మరోసారి రుజువైందని పేర్కొన్నారు. మున్సిపాలిటీ అభివృద్ధికే ప్రజలు ఓటు వేశారని, ఈ విజయం ప్రజల ఆశలు–ఆకాంక్షలకు నిదర్శనమని ఎంపీ తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కొనసాగుతున్న సంక్షేమ–అభివృద్ధి పాలనకు ప్రజల మద్దతే ఈ విజయం అని ఎంపీ అభిప్రాయ పడ్డారు. స్టేషన్ ఘనపూర్ అభివృద్ధికి కడియం మార్క్ కొనసాగుతుందని చెప్పారు.ఈ సందర్భంగా మున్సిపల్ ప్రజలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. మున్సిపాలిటీ అభివృద్ధికి మరింత కృషి చేస్తానని, తాగునీరు, రోడ్లు, డ్రైనేజీ, పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెడతామని స్పష్టం చేశారు.స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరితో పాటు గెలిచిన వార్డు సభ్యులతో సమన్వయంతో పనిచేస్తామని తెలిపారు. స్టేషన్ ఘనపూర్‌ను ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు అందరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ విజయం కాంగ్రెస్ పార్టీదే కాదు స్టేషన్ ఘనపూర్ ప్రజల విజయం అని ఎంపీ డాక్టర్ కడియం కావ్య స్పష్టం చేశారు.



# జాతర పనులు వేగిరం చేయాలి

## భక్తులకు అసౌకర్యం కలుగకుండా చర్యకు చేపట్టాలి : కలెక్టర్

**ప్రజాపక్షం/పాపన్నపేట:**ఏడుపాయల జాతర పెండింగ్ పనులు పూర్తి చేసి జాతరకు వచ్చే భక్తులకు ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఏడుపాయల జాతర ఏర్పాట్లను ఆయన జిల్లా యంత్రాంగంతో కలిసి కాలి నడకన వెళ్లి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, భక్తులకు అసౌకర్య కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ట్రాఫిక్, త్రాగునీరు, పార్కింగ్. సంస్కృతిక కార్యక్రమాలు, దర్శన ఏర్పాట్లు, ఇతర పెండింగ్లో ఉంటే త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఈ సంవత్సరం జాతరకు దాదాపు పది లక్షల మంది భక్తులు హాజరయ్యే అవకాశం ఉన్నందున వారికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి జాతరను ప్రశాంతంగా ముగించాలన్నారు. అన్ని శాఖల సమన్వయంతో పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో వీరేశం, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## విద్యుత్ శాఖ ప్రజాబాట



ప్రజాపక్షం/కన్నాయిగూడెం:మండలం లోని ముప్పనపల్లి గ్రామంలో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ప్రజాబాట కార్యక్రమం నిర్వహించారు. విద్యుత్ సరఫరాలో వినియోగదారులు ఎదుర్కొంటున్న సమస్యలు అవసరాలపై విద్యుత్ శాఖ అధికారులు ఏటూర్ నాగారం డిఈ, జె,పురుషోత్తం, కన్నాయిగూడెంఏఇ, స్వామి, ముప్పనపల్లి సర్పంచ్ తిప్పనపల్లి లక్ష్మయ్య ఆధ్వర్యంలో గ్రామస్తులతో కలిసి విద్యుత్ సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. మెరుగైన సేవలు అందించేందుకు అభిప్రాయాలు సేకరించారు. శ్రీనివాస్ ఎస్ఎల్ఐ, రవి, ఎల్ఎమ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## చెరువులో పడి గొర్రెల కాపరి మృతి

ప్రజాపక్షం/గూడూరు; మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలంలో ప్రమాదవశాత్తు చెరువులో పడి ఓ గొర్ల కాపరి మృతి చెందిన సంఘటన శుక్రవారం వెలుగులోకి వచ్చింది.వివరాల్లోకి వెళితే మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం గాజులగట్టు గ్రామానికి చెందినకంచ సునిల్ (32) గొర్ల కాపరిగా గొర్రెలను మేపుతున్నాడు.ఈక్రమంలో రోజూ వారీ గానే గొర్లను తీసుకోని సమీపంలోని ఊరుకుంట చెరువు దగ్గరికి వెళ్లి గొర్రెలకు నీళ్లు తాగిస్తుండగా వాటిని కొట్టబోయి ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి చెందాడు మృతిడికి ఇద్దరు కుమారులు భార్య ఉంది.భార్య ఉమ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. కంచ సునిల్ మృతితో గాజులగట్టు గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## కెసిఆర్ నాయకత్వాన్ని బలపరిచిన పట్టణ ప్రజలు



ప్రజాపక్షం/గజ్వేల్:గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ ఘన విజయం సాధించగా, పట్టణ ప్రజలు కేసీఆర్ నాయకత్వాన్ని బలపరిచినట్లు రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి స్పష్టం చేశారు. అధికార కాంగ్రెస్ పార్టీ ఎన్ని జిమ్మిక్కులు చేసినప్పటికీ తమ విజయాన్ని అడ్డుకోలేకపోయిందని అన్నారు. ముఖ్యంగా అధికార యంత్రాంగం, పోలీసులను అడ్డం పెట్టుకొని విజయాన్ని అందుకోవాలని చూసిన కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన బుద్ధి చెప్పినట్లు స్పష్టం చేశారు. అయితే పట్టణ ప్రజలు ఇచ్చిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పేద ప్రజల సంక్షేమం, అభివృద్ధికి తోడ్పడుతామని తెలిపారు. గెలుపొందిన అభ్యర్థులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. గజ్వేల్ మున్సిపాలిటీని కెసిఆర్ కు బహుమతిగా ఇస్తున్నట్లు ప్రకటించారు.

# హ్యాట్రిక్ విజయం అందుకున్న బిఆర్ఎస్

### మెరుగైన ఫలితాలు సాధించిన కాంగ్రెస్ ✲ఒక్క స్థానానికి పరిమితమైన భాజపా



ప్రజాపక్షం / గజ్వేల్:గజ్వేల్ మున్సిపల్ ఎన్నికలు రసవత్తరంగా జరగగా, చివరకు బిఆర్ఎస్ అత్యధిక స్థానాలు దక్కించుకొని హ్యాట్రిక్ విజయం అందుకుంది. 20 వార్డులకు గాను 11 వార్డుల్లో (బిఆర్ఎస్), ఏడు స్థానాల్లో కాంగ్రెస్, ఒక స్థానంలో బిజెపి, ఒక స్థానంలో స్వతంత్ర అభ్యర్థులు గెలుపొందారు. గత రెండు పర్యాయాలు జరిగిన ఎన్నికల్లో ఒక్కొక్క స్థానానికే పరిమితమైన కాంగ్రెస్ మెరుగైన ఫలితాలు సాధించింది. కాగా ఒకటవ వార్డు నుండి కప్పు మమత (బిఆర్ఎస్), రెండవ వార్డు నుండి గోలి మమత సంతోష్ గు(బిఆర్ఎస్), మూడవ వార్డు నుండి కాముని మురళి (బిఆర్ఎస్), నాలుగవ వార్డు నుండి రొట్టెల శ్రీనివాస్ (భాజపా) ఐదవ వార్డు నుండి మన్నే రూప వెంకటేష్ (బిఆర్ఎస్), ఆరో వార్డు నుండి బొగ్గుల స్వప్న సురేష్ (బిఆర్ఎస్), ఏడవ వార్డు నుండి మన్నేం విష్ణువర్ధన్ రెడ్డి (కాంగ్రెస్), 8వ వార్డు నుండి గుగ్గోతు రమేష్( కాంగ్రెస్), తొమ్మిదవ వార్డు నుండి శేరుపల్లి ఉపేందర్ రెడ్డి (కాంగ్రెస్), పదవ వార్డు నుండి కోట బాపురాజు (బిఆర్ఎస్), 11వ వార్డు నుండి కొలిచెలిమ భవాని (బిఆర్ఎస్), 12వ వార్డు నుండి ఎల్లండి నర్సింహారెడ్డి (కాంగ్రెస్) 13వ వార్డు నుండి మర్కంటి భాగ్యలక్ష్మి కనకసేన (బిఆర్ఎస్), 14వ వార్డు నుండి గుంటుకు లక్ష్మీ శ్రీనివాస్ (కాంగ్రెస్), 15వ వార్డు నుండి నక్క సంతోషి రాములు గౌడ్ (కాంగ్రెస్), 16వ వార్డు నుండి నాయిని సత్యలక్ష్మి యాదగిరి (కాంగ్రెస్), 17వ వార్డు నుండి పద్మాబాయి నర్సింగరావు(బిఆర్ఎస్), 18వ వార్డు నుండి మామిడి శ్రీధర్ (బిఆర్ఎస్), 19 వార్డు నుండి గంగిశెట్టి చందన రవీందర్(బిఆర్ఎస్), 20వ వార్డు నుండి అత్తెల్లి శ్రీనివాస్ గు(స్వతం) అభ్యర్థులు విజయం సాధించారు. అనంతరం గెలుపొందిన అభ్యర్థులు విజయోత్సవ ర్యాలీలు నిర్వహించారు.

# ఇంగ్లీష్ లాంగ్వేజ్ డే సెలబ్రేషన్స్

ప్రజాపక్షం/గూడూరు;మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ జడ్పిహెచ్ఎస్ బాయ్స్ పాఠశాలలో ఇంగ్లీష్ లాంగ్వేజ్ డే వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి.ఈసందర్భంగా ఆరవ తరగతి నుండి పదవ తరగతి విద్యార్థుల విద్యార్థులతో ప్రత్యేకంగా కళా ప్రదర్శనలు నిర్వహించారు.ఇంగ్లీష్ ఉపాధ్యాయుడు ఎం శరత్ బాబు గుర్రాల వెంకటేశ్వర్లచే కార్యక్రమాలను ప్రత్యేకంగా నిర్వహించారు.ఈసందర్భంగా ఇంగ్లీష్ టీచర్ శరత్‌బాబు మాట్లాడుతూ ఇంగ్లీష్ భాష నేర్చుకోవడం చాలా సులభమని ఇప్పుడున్న జనరేషన్లో మనం ఇంగ్లీష్ భాష వినియోగించకుండా బ్రతకలుమని అన్నారు.సరోజినీ నాయుడు జన్మదిన సందర్భంగా ఇంగ్లీష్ భాషా దినోత్సవం జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందని తెలిపారు. ఇంగ్లీష్ భాష అధ్యయనం ద్వారా కమ్యూనికేషన్ స్కిల్స్ పెపొందుతాయని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను సులభంగా అధిరోహించడానికి ఇంగ్లీష్ తోడ్పడుతుందని అన్నారు.ప్రధానోపాధ్యాయుడు సత్యనారాయణ మాట్లాడుతూ ఇంగ్లీష్ భాషను కష్టంగా కాకుండా ఇష్టంగా నేర్చుకోవాలని నేటి పోటి ప్రపంచంలో ఇంగ్లీష్ భాష పరిజ్ఞానం లేకుండా అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలను పొందలేమని తెలిపారు. ఉపాధ్యాయులు సదాశివ శ్రీహరి శంకర్ సునీత శ్రీనివాస్ శ్రీధర్ ప్రమీల సంధ్యారాణి రవికుమార్ పాల్గొన్నారు.

# విద్య సమాజ భవిష్యత్తు మార్చే ఆయుధం

విద్య సమాజ భవిష్యత్తును మార్చే గొప్ప ఆయుధమని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ (టీయూడబ్ల్యూజేఐజెయు)మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు చిత్తనూరి శ్రీనువాస్ అన్నారు.శుక్రవారం కొత్తగూడ మండల ఐజేయూ కమిటి ఆధ్వర్యంలో కొత్తగూడ మండలంలోని పోగళ్లపల్లి జడ్పి ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఐజేయూ కొత్తగూడ మండల అధ్యక్షులు ఎస్.కె సల్మాన్ పాషా అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు చిత్తనూరి శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి చిత్తనూరి శ్రీనువాస్ మాట్లాడుతూ విద్య అనేది వ్యక్తి జీవితాన్నే కాకుండా సమాజ భవిష్యత్తును మార్చే శక్తివంతమైన ఆయుధమని తెలిపారు.ఉపాధ్యాయులు ఎటువంటి స్వార్థం లేకుండా విద్యార్థుల భవిష్యత్తు కోసం తమ జీవితాలను అంకితం చేస్తున్నారని అభినందించారు.విద్యార్థులు ఉపాధ్యాయులను ఆదర్శంగా తీసుకుని క్రమశిక్షణతో చదువుకుంటే తప్పకుండా ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు.ముఖ్యంగా పదో తరగతి విద్యార్థులు పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించి తల్లిదండ్రులకు పాఠశాలకు జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యార్థుల అవసరాలను ముందుగానే గుర్తించి అవసరమైన సామగ్రిని అందించడం జర్నలిస్టు సంఘం సేవాభావానికి నిదర్శనమని మండల విద్యాశాఖ అధికారి గుమ్మడి లక్ష్మీ నారాయణ అభినందించారు.

విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించి చదువుపై మరింత దృష్టి పెట్టేలా ప్రోత్సహించిందని అన్నారు. సమాజానికి వార్తలు అందించడమే కాకుండా భవిష్యత్ తరాలకు వెలుగు చేపే కార్యక్రమాలు చేపడుతూ టీయూడబ్ల్యూజే (ఐజేయు) సంస్థ ఆదర్శంగా నిలుస్తోందని విద్యాభివృద్ధే లక్ష్యంగా జర్నలిస్టులు నిర్వహిస్తున్న ఇలాంటి కార్యక్రమాలు మరెందరికో స్ఫూర్తిగా నిలుస్తాయని పాఠశాల ప్రధానోపాధ్యాయులు నెల్లుట్ల భాస్కర్ ప్రశంసించారు.ఈకార్యక్రమంలో ట్రైబల్ జర్నలిస్టు యూనియన్ జిల్లా అధ్యక్షుడు బానోత్ లక్ష్మణ్‌నాయక్ గూడూరు మండల అధ్యక్షుడు గుర్రం యకంబ్రం గూడూరు మండల కోశాధికారి కుందురు కరుణాకర్‌రెడ్డి జిల్లా మండల నాయకులు పాలడుగు శ్రీధర్ మహమ్మద్ అజ్మీర్ శెట్టి పరశురాములు గోగు విజయ్‌కుమార్ దేసూ వెంకటేశ్వర్లు తీగల ప్రేమ్‌సాగర్ బిక్షపతి దేవేందర్ సుధాకర్ శ్రీనువాస్ రాజ్‌కుమార్ సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు

## కొండాపూర్‌లో కాంగ్రెస్ విజయోత్సవ సంబరాలు



ప్రజాపక్షం/కొండాపూర్ : మున్సిపల్ ఎన్నికల్లో సంగారెడ్డి సదాశివపేట మున్సిపల్ పీఠాలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవడంతో కొండాపూర్ మండల పరిధిలోని మల్కాపూర్ ,చింతల్ కూడలి వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు ఘనంగా విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఒకరికి ఒకరు స్వీట్లు పంచుకొని ఆనందాన్ని వ్యక్తం చేశారు. పార్టీ విజయం ప్రజల విశ్వాసానికి నిదర్శనమని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కల్లుగీత కార్మికుల హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వం

ప్రజాపక్షం/కన్నాయిగూడెం:ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం గుర్రేవుల తాటి వనంలో శుక్రవారం కల్లుగీత కార్మిక సంఘం క్యాలెండర్ ను సొసైటీ అధ్యక్షులు తండ ప్రభాకర్ గౌడ్ అధ్యక్షతన ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కల్లుగీత కార్మిక సంఘం మండల అధ్యక్షులు పాలకుర్తి శ్రీధర్ గౌడ్ జిల్లా కమిటీ సభ్యులు తాటి లచ్చలు గౌడ్ హాజరై మాట్లాడుతూ కల్లుగీత కార్మిక న్యాయమైన సమస్యల పరిష్కారం కొరకు ఈ నెల 17న హైదరాబాద్ ఇందిరా పార్క్ లో నిరాహార దీక్ష నిర్వహించడం జరుగుతుందని దీనికి కన్నాయిగూడెం మండలం నుండి కల్లుగీత కార్మికులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని గీతా కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నేషనల్ హుమెన్ రైట్స్ జిల్లా అధ్యక్షులు తాడూరి శ్రీధర్ గౌడ్, మారగోని రాజు గౌడ్, తాటి కనకసేన గౌడ్, కార్యదర్శి తాటి యాదగిరి గౌడ్, ప్రధాన కార్యదర్శి తాటి రాజశేఖర్ గౌడ్, కోశాధికారి బత్తిని ఎల్లాస్వామి గౌడ్, సంతోష్ గౌడ్, చీకటి రాజు గౌడ్, ముక్కెర రాజు గౌడ్, నరేష్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్ తో పాటు 15 మంది కల్లుగీత కార్మికులు పాల్గొన్నారు.

## 10వ వార్డు కౌన్సిలర్‌గా శైలేష్ రెడ్డి ఘన విజయం

ప్రజాపక్షం/కొండాపూర్ : మున్సిఫల్ ఎన్నికల నేపథ్యంలో సంగారెడ్డి 10వ వార్డు కౌన్సిలర్ గా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన భానూరిశైలేష్ రెడ్డి 549 ఓట్ల మెజారిటీతో ఘన విజయం సాధించారు. ఈ వార్డులో నలుగురు అభ్యర్థులు పోటీ చేశారు. ఈ వార్డులో మొత్తం ఓట్లు 2149 కాగా ఇందులో 1410 ఓట్లు పోలయ్యాయి. కాంగ్రెస్ నుంచి శైలేష్ రెడ్డి పోటీ చేయగా ఆయనకు 882 బిఆర్ఎస్ పార్టీ బలపరచిన ప్యాట విఠల్‌రెడ్డికి 333 బిజెపి అభ్యర్థి సుమంగళి చంద్రశేఖర్‌కు 190, స్వతంత్ర అరవింద్ కులకర్ణికి 5 ఓట్లు వచ్చాయి. కాగా కాంగ్రెస్ అభ్యర్థి భానూరి శైలేష్‌రెడ్డి 549 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. ఈ సందర్భంగా తనకు ఓట్లు వేసి గెలుపుకు సహకరించిన అందరికి శైలేష్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రేమికులకు అండ ...దండ

### సీనియర్ న్యాయవాది వేణుగోపాల్‌రావు

ప్రజాపక్షం/కొండాపూర్ :ప్రేమికుల దినోత్సవ సందర్భంగా ప్రేమికులకు అండ ...దండగా సీనియర్‌గా న్యాయవాది వేణుగోపాల్ రా వు నిలిచారు. స్థానిక సీనియర్ న్యాయవాది వేణుగోపాల్‌రావు 75 ప్రే మ జంటలను ఒకటి చేసి న్యాయ మార్గంలో ప్రేమికులకు అండదండగా నిలుస్తున్నారు.ముఖ్యంగా యువత వివాహ వ యస్సును దృష్టిలో ఉంచుకోవాలని అమ్మాయి వివాహ వయస్సు 18 కాదని, అంటే 18 ఏళ్లు పూర్తయి 19 ఏళ్లు రావాలని సూచించారు.

## కొడవటూర్ శైవక్షేత్రంలో వైభవంగా సిద్దేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం



ప్రజాపక్షం/బచ్చన్నపేట: ప్రముఖ శైవ క్షేత్రమైన కొడవటూరు (సిద్ధులగుట్ట) సిద్దేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి ఉత్సవాల సందడి మొదలైంది. ఈ నెల 13వ తేదీ శుక్రవారం నుంచి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఉత్సవాలలో భాగంగా మొదటి రోజు ఉదయం స్వామి వారికి గంగ పూజ, రుత్విక సన్నానం నిర్వహించనున్నారు. అనంతరం అత్యంత భక్తిశ్రద్ధలతో శతరుద్రాభిషేకం, మంత్రపుష్పం, మంగళ హారతి కార్యక్రమాలు ఉంటాయని ఆలయ ఈవో చిందం వంశీ, ప్రధాన పూజారి ఓం నమశివాయ, కొడవటూర్ గ్రామ సర్పంచ్ నీల కవిత మురళి తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు సదాశివుడు, మహేశివుడు, సంగమేశ్వర్, జూనియర్ అదికారులు శ్రీనివాస్, లక్ష్మీకాంత్‌రెడ్డి, భాను ప్రకాశ్‌రెడ్డి తదితరులు పాల్గొని ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. పూజల అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వినియోగం ఉంటుందని నిర్వాహకులు తెలిపారు.

# పరకాలపై ఎగిరిన కాంగ్రెస్ జెండా

పట్టు నిలుపుకున్న ఎమ్మెల్యే రేవూరి

ఆరు స్థానాలకు పరిమితమైన టిఆర్ఎస్



**ప్రజాపక్షం/పరకాల :**పరకాల మున్సిపాలిటీని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. ఉత్కంఠ భరితంగా సాగిన ఓట్ల లెక్కింపులో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలను దక్కించుకొని అతిపెద్ద పార్టీగా నిలిచింది. పరకాల మున్సిపాలిటీలోని 22 వార్డులలో 13 వార్డులను తెలుసుకొని చైర్మన్ వైస్ చైర్మన్ స్థానాలను దక్కించుకుంది. శుక్రవారం పరకాల పట్టణంలోని గణపతి డిగ్రీ కాలేజ్ ఆవరణలో పరకాల మున్సిపాలిటీ ఓట్ల లెక్కింపు కార్యక్రమం జరిగింది. ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు కౌంటింగ్ ప్రక్రియ కొనసాగింది. ఈ కార్యక్రమంలో మొదటి రౌండులో బిజెపి పార్టీ మూడు స్థానాలను గెలుచుకొని కాంగ్రెస్ బిజెపి పార్టీలకు గట్టి షాక్ ఇచ్చింది. మొదటి రౌండులో కాంగ్రెస్ రెండు స్థానాలు టిఆర్ఎస్ రెండు స్థానాలు దక్కించుకున్నాయి. రెండు మూడు నాలుగు రౌండ్లలో కాంగ్రెస్ పార్టీ దూసుకు పోయింది. ప్రతి రౌండ్ కు 7 వార్డులను లెక్కించగా రెండు మూడు రౌండ్లలో కాంగ్రెస్ పార్టీకి ఎదురులేకుండా పోయింది. కాంగ్రెస్ పార్టీకి ఏ దశలోను బిజెపి బీఆర్ఎస్ పార్టీలు పోటీ ఇవ్వలేకపోయాయి. గత పాలకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి ఒకే ఒక స్థానం ఉండగా ఈసారి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 13 స్థానాలు గెలుచుకొని పట్టణంలో నిలుపుకుంది. గత ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ 17 స్థానాలను గెలుపొందగా ఈసారి ఎన్నికల్లో ఆరు స్థానాలకు పరిమితమై చతికిలబడింది.

**పట్టు నిలుపుకున్న ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి**

పరకాల మున్సిపాలిటీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలను గెలుచుకోవడంతో పరకాలపై ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి పట్టును నిలుపుకున్నారు. పరకాల మున్సిపాలిటీపై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయాలన్న లక్ష్యంతో వ్యూహాత్మకంగా ఆయన ముందుకు సాగారు. ఎన్నికల నోటిఫికేషన్ ముందునుండే అభ్యర్థుల ఎంపికపై తీవ్రంగా కసరత్తు చేశారు. ఎన్నికల ప్రక్రియ ప్రారంభానికి ముందు నుండి పరకాల పట్టణంలో అనేక దఫాలుగా పార్టీ నాయకులతో సంప్రదింపులు జరిపి బలమైన నాయకులను బరిలో నిలిపారు. అభ్యర్థుల ఎంపిక మొదలు అన్నీ తానై ఒంటిచేత్తో ప్రచారాన్ని నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఊహించిన దాని కంటే ఎక్కువ స్థానాలు తగ్గించుకోవడంతో పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున ఉత్సవాన్ని నిర్వహించుకుంటున్నాయి.

**ఆరు స్థానాలకు పరిమితమైన బిఆర్ఎస్**

పరకాల మున్సిపాలిటీలో టిఆర్ఎస్ పార్టీ వారు స్థానాలకు పరిమితమైంది. గత ఐదు సంవత్సరాల క్రితం జరిగిన ఎన్నికలలో టిఆర్ఎస్ పార్టీ 17 స్థానాలను తెలుసుకొని చైర్మన్ వైస్ చైర్మన్ స్థానాలను దక్కించుకుంది. ఈ ఎన్నికలలోను అత్యధిక స్థానాలను దక్కించుకొని పరకాలపై గులాబీ జెండా ఎగరవేస్తామని చెప్పిన మాటలను పరకాల ప్రజలు విశ్వసించలేదు. దీంతో టిఆర్ఎస్ పార్టీ ఆరు స్థానాలకు పరిమితమై పరకాలలో చతికిల పడిందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. పరకాల మున్సిపాలిటీ జరిగిన ఎన్నికలలో టిఆర్ఎస్ పార్టీకి దక్కిన స్థానాల పట్ల పార్టీ శ్రేణుల్లో తీవ్రమైన అసంతృప్తి నెలకు ఉంది. మొదటి నుండి పరకాలలో అత్యధిక స్థానాలు దక్కించుకొని పెద్ద పార్టీగా అవతరిస్తామని మాజీ ఎమ్మెల్యే చల్ల ధర్మారెడ్డి ఇంటింటికి ప్రచారం నిర్వహించినప్పటికీ ఆయన మాటలను ప్రజలు పరిగణలోకి తీసుకున్నట్టుగా కనిపించలేదు.

## విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ బుక్స్ పంపిణీ



**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** లయన్స్‌క్లబ్ ఇంటర్నేషనల్ జఫర్‌గడ్ ఆధ్వర్యంలో మండలంలోని హిమ్మత్‌నగర్ గ్రామంలో ఎస్ఎస్‌సివిద్యార్థులకు ఆల్ ఇన్ వన్ బుక్స్‌ను శుక్రవారం పంపిణి చేశారు. ఈ సందర్భంగా లయన్స్‌క్లబ్ జఫర్‌గడ్ ఫస్ట్ వైస్ ప్రెసిడెంట్ రేవూరి రమేష్ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత చదువులు చదవాలని, 10వ తరగతి మాత్రమే చదువులకు మొదట మెట్టని కావున కష్టపడి చదవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ హెడ్‌మాస్టర్ మంగు జయప్రకాశ్, సర్పంచ్ మమత, సెక్రటరీ అంచూరి యుగందర్, శివప్రసాద్, శ్రీధర్, బోనగిరి శ్రవణ్‌కుమార్, మెరుగు రాజు, సోమేశ్వర్, రమేష్, ఉప సర్పంచ్ రాజు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ప్రముఖ మోటివేటర్ పీఎస్ఎస్ఆర్ లక్ష్మి అన్నారు. శుక్రవారం హైధరాబాద్ నుంచి విచ్చేసిన లక్ష్మి మండలంలోని కూనూరు పాఠశాలకు విచ్చేసి విద్యార్థులకు మోటివేషన్ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి యువత రేపటి దేశ భవిష్యత్తు అని దానికోసం ప్రతి విద్యార్థి ఇష్టంతో చదువుకుని ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. హెచ్ఎం పర్వాజ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆంగ్ల భాషా దినోత్సవం

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** మండలంలోని కూనూరు పాఠశాలలో ఆంగ్లబాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు రోల్ ప్లే, స్టోరి టెల్లింగ్, స్కిట్, స్పెల్ బీ కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా హెచ్ఎం పర్వాజ్ ఆంగ్లబాషా ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమంలో ఆంగ్ల ఉపాధ్యాయులు రమేష్‌బాబు, రాంబాబు,శిరీష, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల ఫోరం దర్దేపల్లి గ్రామ కమిటీ ఎన్నిక

**ప్రజాపక్షం/పాలకుర్తి:** మండలంలోని దర్దేపల్లి గ్రామ తెలంగాణ ఉద్యమ ఉద్యమకారుల ఫోరం నూతన కమిటీని ఏర్పాటు చేసినట్లు జిల్లా అధ్యక్షుడు గుగులోతు రాములు, దేవ్‌సింగ్ తెలిపారు. శుక్రవారం గ్రామంలో ఉద్యమకారుల సమావేశం నిర్వహించి మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యమకారులను గుర్తించి అన్ని విధాల ఆదుకోవాలన్నారు. ఫోరం గ్రామ నూతన కమిటీ అధ్యక్షునిగా ఎండీ సైదులు, ఉపాధ్యక్షుడు ఎండీ మైబెల్లి, కార్యదర్శి సోమయ్య, గ్రామ నిర్వాహకుడు రాజు, కార్యదర్శి, నాయకులు మార్కండేయ, చంద్రమౌళి, కృష్ణ, నర్సయ్య, రవి, లక్ష్మారెడ్డి, వెంకన్న, కొమరస్వామి, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## నల్లబెల్లి పాఠశాలలో భావోద్వేగాల మధ్య వీడ్కోలు

ఉపాధ్యాయుడు ఉపెందర్‌కు ఘన సన్మానం



**ప్రజాపక్షం/వర్ధన్నపేట:** వర్ధన్నపేట మండలంలోని నల్లబెల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం వీడ్కోలు వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఒవైపు పదోన్నతి పొందిన ప్రియతమ ఉపాధ్యాయుడికి సన్మానం, మరోవైపు పైచదువులకు వెళ్తున్న ఐదవ తరగతి విద్యార్థుల ఫేర్‌వెల్ డే వేడుకలతో పాఠశాల ఆవరణలో పండుగ వాతావరణం నెలకొంది.

**గురువుకు ఆత్మీయ గౌరవం..**

పాఠశాలలో సుదీర్ఘకాలం సెవలందించి, పదోన్నతి పొందిన ఉపాధ్యయులు ఉపెందర్ ని తోటి ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు ఘనంగా సత్కరించారు. శాలువా కప్పి, పూలమాలలతో ఆయనకు ఆత్మీయ విడ్కోలు పలికారు. పాఠశాల అభివృద్ధిలో విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఆయన పోషించిన పాత్ర మరువలేనిదని కొనియాడారు.

**ముగిసిన ప్రాథమిక విద్యా ప్రస్థానం..**

ప్రాథమిక విద్యను పూర్తి చేసుకుని ఉన్నత పాఠశాల వైపు అడుగులు వేస్తున్న 5వ తరగతి విద్యార్థులకు పాఠశాల యాజమాన్యం ఘనంగా విడ్కోలు పలికింది. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. తమకు విద్యాబుద్దులు నేర్పిన మాస్టారు బదిలీపై వెళ్తుండటంతో విద్యార్థులు భావోద్వేగానికి లోనయ్యారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజు, ఉపాధ్యాయ బృందం సభ్యులు సధానందం పరిపూర్ణ చారి రెహ్మాత్ ఉన్నిసా, ఎస్ఎంసీ చైర్మన్ పుష్పనీల విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామస్తులు తదితరులు పాల్గోన్నారు.

## గెలుపొందింది వీరే

**ప్రజాపక్షం/జనగామ:**జనగామ, స్టేషన్‌ఘనపూర్ మున్సిపాల్టీలో అనేక మంది పోటీ పడినప్పటికీ గెలుపొందింది మాత్రం వీరే. జనగామ మున్సిపాల్టీలో బిఆర్ఎస్ 13 కౌన్సిలర్లను గెలుచుకోగా కాంగ్రెస్12, సిపిఎం 01, స్వతంత్రులు 4 చోట్ల గెలిచారు. స్టేషన్‌ఘనపూర్‌లో కాంగ్రెస్ 13 చోట్ల గెలుపొందగా బిఆర్ఎస్ 05 చోట్ల గెలుపొందింది. జనగామ, స్టేషన్‌ఘనపూర్ రెండు మున్సిపాల్టీలోనూ బిజెపి ఖాతా తెరవలేదు.

**గెలుపొందిన వారి పేర్లు :జనగామ**

1వ వార్డు సజ్జ దుర్గా ప్రసాద్ (బిఆర్ఎస్), 2వ వార్డు రామగళ్ల విజయ్ ( కాంగ్రెస్), 3వ వార్డు బూడిద జ్యోతి ( సిపిఎం). 4 వార్డు మంత్రి సుమలత ( కాంగ్రెస్),5వ వార్డు మిద్దెపాక భాస్కర్ (స్వతంత్ర),6వ వార్డు బుక్క భరద్వాజ్ (కాంగ్రెస్),7వ వార్డు సాజిద్ కమర్ ( బిఆర్ఎస్), 8వ వార్డు చందుపట్ల మంజుల ( స్వతంత్ర), 9వ వార్డు గుడిగంటి వెన్నెల (బిఆర్ఎస్), 10వ వార్డు నేరేటి రజిని (కాంగ్రెస్),12వ వార్డు వంగ ఉమ ( కాంగ్రెస్), 13వ వార్డు పానుగంటి సువార్త (బిఆర్ఎస్),14వ వార్డు తిరువెల్లా అండాలు ( కాంగ్రెస్), 15వ వార్డు మారబోయిన పాండు ( స్వతంత్ర), 16వ వార్డు కందుకుంట్ల సుశీల (కాంగ్రెస్), 17వ వార్డు ఉడుగుల కిష్టయ్య (బిఆర్ఎస్), 18వ వార్డు గోపగాని సుగుణాకర్ (బిఆర్ఎస్), 19వ వార్డు దోర్నాల అనిత (కాంగ్రెస్), 20వ వార్డు దామెర రాజు (బిఆర్ఎస్), 21వ వార్డు మామిడాల రజిత (బిఆర్ఎస్), 22వ వార్డు కడకంచి బాలమణి శ్రీనివాస్ ( కాంగ్రెస్,), 23వ వార్డు భూష పర్వతాలు ( స్వతంత్ర), 24వ వార్డు గంగరబోయిన అనిత (బిఆర్ఎస్), 25వ వార్డు పాముకుంట్ల ప్రసాద్ (కాంగ్రెస్), 26వ వార్డు చేవెళ్లి మధు (బిఆర్ఎస్), 27వ వార్డు చెంచారపు కరుణాకర్‌రెడ్డి (కాంగ్రెస్), 28వ వార్డు మహమ్మద్ సమ్మద్ (బిఆర్ఎస్ ), 29వ వార్డు ముస్త్యాల మౌనిక (బిఆర్ఎస్), 30వ వార్డు నరసింహ్మారెడ్డి, లోకమంతరెడ్డి (కాంగ్రెస్) గెలుపొందారు.

**స్టేషన్‌ఘనపూర్‌లో**

1వ వార్డు తాటికొండ మధు (బిఆర్ఎస్), 2వ వార్డు గుర్రం హరినాథ్ (కాంగ్రెస్), 3వ వార్డు గుర్రం హైమా (కాంగ్రెస్), 4వ వార్డు బూర్ల రాజేశ్వర్ (బిఆర్ఎస్), 5వ వార్డులో చల్ల రమ్య (బిఆర్ఎస్, 6వ వార్డు బలగాని అనిల్‌గౌడ్ (బిఆర్ఎస్), 7వ వార్డు అన్నెపు సుమలత ( కాంగ్రెస్), 8వ వార్డు పొన్న రాజేష్ (బిఆర్ఎస్), 9వ వార్డు సంపత్‌రాజ్ (కాంగ్రెస్), 10వ వార్డు తోకల అనూష (కాంగ్రెస్), 11వ వార్డు నీల రాజమ్మ (కాంగ్రెస్), 12వ వార్డు గట్టు సంగీత (కాంగ్రెస్), 13వ వార్డు తాటికొండ వినయ్‌కుమార్ (కాంగ్రెస్), 14వ వార్డు పెసరు కృష్ణవేణి ( కాంగ్రెస్), 15వ వార్డు బొల్లు లక్ష్మి (కాంగ్రెస్), 16వ వార్డు అంగడి రజిత (కాంగ్రెస్), 18వ వార్డు పొన్న రవి ( కాంగ్రెస్) గెలుపొందారు.

## జనగామ మున్సిపల్ చైర్మన్ కోసం బిగ్ ఫైట్

**ప్రజాపక్షం/జనగామ:**జనగామ మున్సిపల్‌చైర్మన్ పీఠం కోసం బిఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య బిగ్‌ఫైట్ నడుస్తుంది. ఇరు పార్టీలకు స్పష్టమైన మెజార్టీ లేకపోవడంతో స్వతంత్రులపై ఆదారపడాల్సి వచ్చింది. ఇద్దరు స్వతంత్రులు బిఆర్ఎస్ గూటికి చేరగా మరో ఇద్దరు కాంగ్రెస్ గూటిలో ఉన్నారు. దీనితో బిఆర్ఎస్‌కు 15, కాంగ్రెస్ కూటమికి 15 స్థానాలకు కాగా ఎవరికీ మెజార్టీ లేదు. ఎక్స్ అఫిషియోగా ఎమ్మెల్యే నమోదు చేసుకుంటే ఎంపి కాంగ్రెస్ వైపున నమోదు చేసుకోనున్నారు. ఇది జరిగినా ఇద్దరి 16 చొప్పున కానున్నాయి. అయితే స్వతంత్రులను తమ గూటికి తరలించడంతో కాంగ్రెస్ విఫలమైందన్న విమర్శలు వస్తున్నాయి. 23వ వార్డు అభ్యర్ధి బూస పర్వతాలు కాంగ్రెస్‌కు చిక్కినట్లే చిక్కి బిఆర్ఎస్ గూటికి వెళ్లారు. ఏదీ ఏమైనా జనగామ ఛైర్మన్ పీఠం దక్కించుకోవడం కోసం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఎత్తులకు పై ఎత్తులు వేస్తున్నారు. ఏం జరుగుతుందన్నది ఆశ్చర్యకరంగా ఉంది.

**భువనగిరి వివేరే వద్ద గొడవ**

భువనగిరి వివేరా వద్ద కాంగ్రెస్, బిఆర్ఎస్‌కు మధ్య గొడవ జరిగింది. కౌన్సిలర్‌గా గెలుపొందిన 23వ వార్డు స్వతంత్ర అభ్యర్ధి బూస పర్వతాలను హైదరాబాద్ తీసుకెళ్లుతుండా వివేరా వద్ద ఆపారు. వెంటనే అక్కడకు చేరుకున్న ఎమ్మెల్యే గొడవకు దిగారు. ఆయన మాకు సంబందించిన వ్యక్తి అని అప్పగించాలని పోలీసులకు వాగ్వివాదానికి దిగారు. ఆయన వస్తే తీసుకెళ్తాం..రాకుంటే వెళ్లిపోతామంటు చెప్పడంతో పోలీసులు సైతం ఏమీ చేయలేక అప్పగించిన పరిస్థితి.

**తలపట్టుకుంటున్న కాంగ్రెస్**

జనగామ మున్సిపల్ తమ చేతికి వచ్చినట్లే వచ్చి చేజారి పోతుందన్న భయంతో కాంగ్రెస్ తల పట్టుకుంటుంది. స్వతంత్రులు తమ వైపే ఉంటారని భావించగా ఇద్దరు బిఆర్ఎస్ గూటికి చేరారు. దీనితో ఏం చేయాలో కాంగ్రెస్ నాయకులకు పాలుపోవడం లేదు. మంత్రి, ఎంపి రంగంలోకి దిగినా ఫలితం లేనట్లు కనిపిస్తుంది. మున్సిపల్ ఛైర్మన్ దక్కించుకోవాలంటే ఒక స్థానం తప్పనిసరి దీని కోసం కాంగ్రెస్ ఎన్ని ఎత్తులు వేయాలో అన్ని వేస్తుంది. చివరకు ఏం జరుగుతుందన్నది చూడాలి.

## సిఎం కప్ వాలీబాల్‌లో రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థి

**ప్రజాపక్షం/పాలకుర్తి:** మండలంలోని గూడూరు ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థి బీ రాకేష్ జిల్లా స్థాయి సీఎం కప్ వాలీబాల్ క్రీడలలో అత్యుత్తమ ప్రతభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు ఎంఈవో పోతుగంటి నర్సయ్య, పాఠశాల పీడీ చిట్యాల యాదగిరి తెలిపారు. రాష్ట్ర స్థాయిలో రాకేష్ మంచి ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు. ఉత్తమ ప్రతిభను కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికైన రాకేష్‌ను పాఠశాల హెచ్ఎం ఐ శైలజ, గ్రామ సర్పంచ్ మాచర్ల స్వరూప, ఉపాధ్యాయ బృదం, విద్యార్థులు అభినందించారు.

## రామాలయానికి బోర్ మోటర్ బహుకరణ

ప్రజాపక్షం/గణపురం:గణపురం మండల కేంద్రం లోని ప్రసిద్ధిగాంచిన కాకతీయులు నాటి శ్రీ పట్టాభి సీతారామచంద్ర స్వామి ఆలయంలో శుక్రవారం ఉదయం ఆలయ అర్చకులు ముసునూరు నరేష్ ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించారు. పూజ అనంతరం ములుగు వాస్తవ్యులు శ్రీ వెంకటేశ్వర ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ షాప్ ప్రొప్రైటర్ మాధవరావు రామాలయానికి 10 వేల రూపాయలు గల బోరు మోటార్ ను అధ్యక్షులు తాళ్లపల్లి గోవర్ధన్ గౌడ్ కుమారుడు హర్షవర్ధన్ గౌడ్ కి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బండారు శంకర్, మూలా శ్రీనివాస్ గౌడ్, బటిక స్వామి, మాదాసు అర్జున్, మాదాసు మొగిలి, బూర రాజగోపాల్ గౌడ్, ఉయ్యాల బిక్షపతి, భద్రయ్య, పాండవుల భద్రయ్య, మోటపోతుల రాజన్న గౌడ్, గోరంటల రాజయ్య, గుప్తా తదితర కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర సమరయోధుల చిత్రపటాలు బహుకరణ

ప్రజాపక్షం/కన్నాయిగూడెం :ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం గుర్రేవుల జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో శుక్రవారం విద్యార్థుల తల్లి దండ్రుల ఉపాధ్యాయుల సమీక్ష సమావేశ కార్యక్రమం ఉపాధ్యాయులు గ్రామస్తులతో కలిసి గుర్రేవుల సర్పంచ్ అంబాల సౌజన్య శ్రీకాంత్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. పాఠశాల విద్యార్థుల సమస్యలు పరిశీలించారు. ఈ సందర్భంగా గుర్రేవుల మాజీ సర్పంచ్ పూజారి వెంకయ్య, తన సొంత ఖర్చులతో పాఠశాల విద్యార్థులకు స్వతంత్ర సమర యోధులు మహాత్మా గాంధీ, సుభాష్ చంద్ర బోస్, జవహర్ లాల్ నెహ్రూ, భగత్ సింగ్, చంద్రశేఖర్ ఆజాద్, వివేకానంద, సర్దార్ వల్లభాయ్ పటేల్, చదువులతల్లి సావిత్రి బాయి పూలే, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్, సరోజినీ నాయుడు, ఝాన్సీ రాణి, తెలంగాణ రాష్ట్ర సృష్టికర్త ప్రొఫెసర్ జయ శంకర్, తదితరులు మేధావుల చిత్రపటాలను పాఠశాల విద్యార్థులకు బహుకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేధావుల జీవిత చరిత్రలు తెలుసుకుని విద్యార్థులు గొప్ప ప్రయోజకులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గుర్రేవుల మాజీ ఉప సర్పంచ్ బొగ్గుల నాగేశ్వరరావు, గుర్రేవుల, జడ్పీహెచ్ఎస్, ప్రధానోపాధ్యాయురాలు జమున, ఉపాధ్యాయులు సుమలతాదేవి, పద్మావతి, కవిత, శ్యాంసుందర్, రమేష్, పిఈటి కుమార్, అంగన్వాడి టీచర్లు, పాఠశాల సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక అక్షరాస్యతపై చైతన్యం కలిగి ఉండాలి

ఎంపిడిఓ యాసం లావణ్య



ప్రజాపక్షం/నెక్కొండ:నెక్కొండ మండల పరిధిలని సూరి పల్లి గ్రామంలో ఆర్థిక అక్షరాస్యత వారోత్సవం 2026 సందర్భంగా అవగాహన సదస్సు నిర్వహించారు. ఆర్థిక అక్షరాస్యత కేంద్రం ఆధ్వర్యంలో స్థానిక ప్రజా ప్రతినిధుల సమన్వయంతో ఈ కార్యక్రమం జరిగింది. యూనియన్ బ్యాంక్ నెక్కొండ బ్రాంచ్ ఫీల్డ్ ఆఫీసర్ ప్రదీప్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా బ్యాంకింగ్ సేవల వినియోగం, ఖాతాల నిర్వహణ, కేవైసి నవీకరణ ప్రాముఖ్యతపై వివరించారు. అలాగే కేంద్ర ప్రభుత్వ సామాజిక భద్రత పథకాలైన ప్రధానమంత్రి జీవన్ సురక్ష భీమా యోజన, ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన, సుకన్య సమృద్ధి యోజనలపై స్పష్టమైన అవగాహన కల్పించారు. ముఖ్య అతిథిగా హాజరై మండల ఎంపిడిఓ యాసం లావణ్య మాట్లాడుతూ గ్రామీణ ప్రజలు ఆర్థిక విషయాల్లో చైతన్యవంతులైతేనే కుటుంబ భద్రత సాధ్యమని పేర్కొన్నారు. సైబర్ మోసాల నుండి రక్షణ కోసం అప్రమత్తంగా ఉండాలని, మోసపోయిన వెంటనే సైబర్ హెల్ప్‌లైన్ 1930కు సమాచారం ఇవ్వాలని సూచించారు. గ్రామ సర్పంచ్ గద్దం రజిత సురేష్, గ్రామ కార్యదర్శి రవళి, బ్యాంక్ బిసి శ్రీనివాస్, వార్డు సభ్యులు, మహిళా సంఘాలు, ఆశా కార్యకర్తలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. గ్రామస్తుల్లో ఆర్థిక అక్షరాస్యత పెంపునకు ఈ కార్యక్రమం తోడ్పడింది.

# బిసి రిజర్వేషన్లు అడ్డుకున్న బిసి ద్రోహి మాధవరెడ్డిని

ప్రజాపక్షం/వరంగల్ : రాష్ట్రంలో స్థానిక సంస్థలలో బిసిలకు42శాతం రిజర్వేషన్ అంశంపై హైకోర్టులో కేసు వేసి బిసిలకు తీరని ద్రోహం చేసిన బి. మాధవరెడ్డిని మున్సిపల్ ఎన్నికల్లో ఓడించి గుణపాఠం చెప్పిన ప్రజలకు బిసి హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు తాటిపాముల వెంకట్రాములు అభినందనలు తెలియజేశారు. మునిసిపల్ ఎన్నికలలో అనేక ఆటంకాలు ఎదుర్కొని విజయం సాధించిన బిసి అభ్యర్థులకు అభినందనలు తెలిపారు. స్థానిక సంస్థలలో విద్యా ఉద్యోగ రంగాలలో బిసిలకు 42శాతం రిజర్వేషన్ సాధన కోసం బిసి పోరాటాల నేపధ్యంలో రాష్ట్ర ప్రభుత్వం బిసిలకు 42 శాతం రిజర్వేషన్ కలిపిస్తూ విడుదల చేసిన జీవో నెంబర్ 9 పై హైకోర్టుకు వెళ్లి రద్దు చేయించి బిసిల ప్రయోజనాలను కాలరాసిన బిసి ద్రోహి, రెడ్డి జాగ్రుతికి చెందిన బి.మాధవ రెడ్డి మేడ్చల్ జిల్లా మూడు చింతల పల్లిలో పదో వార్డులో కౌన్సిలర్ గా బిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేయగా మాధవరెడ్డిని చిత్తుగా ఓడించాలని బిసి సంఘాలు ఇచ్చిన పిలుపును అక్కడి ఓటర్లు స్పందించి ఓడించి తగిన గుణపాఠం చెప్పినందుకు వెంకట్రాములు హృదయ పూర్వక అభినందనలు తెలియజేశారు. భవిష్యత్తులో బిసిలకు ద్రోహం తలపెట్టే వారు ఎంతటి వారైనా వారికి పుట్టగతులుండవని , బిసిలు తగిన సమయంలో తగిన గుణపాఠం చెప్తారని ఆయన హెచ్చరించారు. 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లకు జరిగిన ఎన్నికలలో బిసి రిజర్వుడు స్థానాలతో పాటు జనరల్ స్థానాలలో సైతం పోటీ చేసి విజయం సాధించిన బిసి అభ్యర్థులకు వెంకట్రాములు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. రానున్న కాలంలో మేమెంతో మాకంతా నినాదంతో చట్టసభలలో 50శాతం రిజర్వేషన్లు, జనాభా ప్రాతిపదికన నిధులు మొదలైన డిమాండ్స్ సాధనకై ఐక్య పోరాటాలకు బిసిలంతా సిద్ధం కావాలని వెంకట్రాములు పిలుపునిచ్చారు.

# వృద్ధుల సంక్షేమంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి



ప్రజాపక్షం/హనుమకొండటౌన్: వృద్ధుల సంక్షేమంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, అందుకు అనుగుణంగా అమలు చేస్తున్న పలు పథకాలు, సదుపాయాలపై ప్రతి వయోవృద్ధుడు అవగాహన పెంచుకోవాలని వయోవృద్ధుల సంక్షేమ శాఖ వరంగల్ అధ్యక్షులు పెండ్లి ఉపేందర్ రెడ్డి పేర్కొన్నారు.శుక్రవారం హనుమకొండ రెడ్ క్రాస్ ప్రాంగణంలోని ప్రణామ్ వృద్ధుల డే కేర్ సెంటర్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం వృద్ధులకు ఆర్థిక భద్రత కల్పించేందుకు నెల నెలా పెన్షన్లు అందజేస్తోందని తెలిపారు. అదనంగా ఆరోగ్య భద్రత కోసం ఉచిత వైద్య శిబిరాలు, ఆరోగ్య బీమా పథకాలు, ప్రత్యేక వైద్య సేవలు అందుబాటులో ఉంచిందన్నారు. వృద్ధుల కోసం ప్రత్యేక డే కేర్ సెంటర్లు, వినోద–పునరావాస కార్యక్రమాలు, చట్టపరమైన సలహా సేవలు, అత్యవసర సహాయ హెల్ప్‌లైన్ సౌకర్యాలు కూడా ప్రభుత్వం ద్వారా అమలులో ఉన్నాయని వివరించారు. వృద్ధుల హక్కులను పరిరక్షించేందుకు ప్రత్యేక చట్టాలు అమల్లో ఉన్నాయని, కుటుంబ సభ్యులు మరియు సమాజం వృద్ధుల పట్ల మరింత బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు.సమాజంలో వృద్ధులు గౌరవప్రదమైన జీవితం గడపాలంటే అందరి సహకారం అవసరమని, ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సంస్థ బాధ్యులు బూర రామ చందర్ , ప్రొఫెసర్ బాతు వెంకటేశ్వరరావు, దళపతి, మనోహార స్వామి, పూర్ణచంద్ర రావు, శ్రీనివాస్, నరేందర్, భారతి, కోస్ రెడ్డి మల్లారెడ్డి లతోపాటు సంస్థ సలహాదారులు నిమ్మల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# హెల్త్ ఇన్సూరెన్స్ రంగంలో సరికొత్త ప్రభంజనం..

ప్రజాపక్షం/వరంగల్:జిల్లాలోని నివా భూపా హెల్త్ ఇన్సూరెన్స్ శాఖ అద్భుత ప్రగతిని సాధించి, సంస్థ చరిత్రలో సరికొత్త మైలురాయిని అధిగమించింది. ఈరోజు సుమారు రూ. 3కోట్ల టర్నోవర్ సాధించి రికార్డు సృష్టించింది.

**ఘనంగా వేడుకలు – వెల్లువెత్తిన ప్రశంసలు**

రూ. 3 కోట్ల బిజినెస్ టర్నోవర్ సాధించిన ఆనందంలో బ్రాంచ్ మేనేజర్ కోటగిరి వంశీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు. ఈ విజయంపై సంస్థ ఉన్నతాధికారులు ప్రత్యేకంగా స్పందించారు. సౌత్ ఇండియా జోనల్ హెడ్ జోగిరాజు స్వయంగా ఫోన్ చేసి వరంగల్ బ్రాంచ్ సిబ్బందిని, అడ్వైజర్లను ప్రత్యేకంగా అభినందించారు. అలాగే తెలంగాణ ఏరియా హెడ్ తోట నాగరాజ్ బ్రాంచ్ పనితీరును మెచ్చుకుంటూ ప్రత్యేక ప్రశంసలు అందజేశారు.ఈ కార్యక్రమంలో బిజినెస్ డెవలప్‌మెంట్ మేనేజర్ రమేష్, చంచు ప్రకాష్, స్రవంతి, రోజారాణి, వెంకట్, మోహన్ తదితరులు పాల్గొని తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. త్వరితగతిన క్లెయిమ్స్ అదే మా బలం నివా భూపాలో ఏర్పీ క్లెయిమ్ ప్రాసెసింగ్ విధానం అద్భుతంగా ఉందని, కస్టమర్ సర్వీస్ విషయంలో తాము రాజీపడమని బ్రాంచ్ వర్గాలు తెలిపాయి. పాలసీదారులకు ఎలాంటి ఆరోగ్య సమస్య వచ్చినా తక్షణమే స్పందించి వారికి కావాల్సిన సదుపాయాలను సమకూర్చడంలో నివా భూపా ముందుంటోంది. ఇదే తమ విజయ రహస్యమని పేర్కొన్నారు.

**ఈ పాలసీలోని ముఖ్యాంశాలు**

1. అన్‌లిమిటెడ్ కవరేజ్ సాధారణంగా ఏ పాలసీలో నైనా నిర్ణీత మొత్తం వరకే బీమా వర్తిస్తుంది. కానీ రీఅష్యూర్ 3.0లో అన్‌లిమిటెడ్ సమ్ ఇన్సూర్డ్ సౌకర్యం ఉంది. అంటే, క్లెయిమ్ ఎంత మొత్తమైనా, ఎన్నిసార్లైనా అపరిమితంగా పొందే అవకాశం ఉంది. ఇది నిజంగా **పాలసీదారులకు ఒక వరం**

2. ప్రపంచవ్యాప్తంగా చికిత్స కేవలం భారతదేశంలోనే కాదు, ప్రపంచంలో ఎక్కడైనా అత్యవసర వైద్యం చేయించుకునే సదుపాయం ఈ పాలసీ కల్పిస్తుంది. విదేశాలకు వెళ్లే వారికి ఇది ఎంతో ధైర్యాన్ని ఇస్తుంది

3. లాక్ ది క్లాక్ ఇది ఒక అద్భుతమైన ఫీచర్. మీరు ఏ వయసులో ఈ పాలసీ తీసుకుంటారో, మీరు క్లెయిమ్ చేసే వరకు మీ ప్రీమియం అదే వయసు ప్రాతిపదికన ఉంటుంది. వయసు పెరిగినా ప్రీమియం పెరగదు

4. రీఅష్యూర్ ఫరెవర్ మీరు మొదటి క్లెయిమ్ చేసిన తర్వాత, మీ బేస్ పాలసీ మొత్తం మళ్ళీ రీఛార్జ్ అవుతుంది. ఇలా ఎన్నిసార్లైనా, ఎప్పటికీ అన్‌లిమిటెడ్ గా రీఛార్జ్ అవుతూనే ఉండటం దీని ప్రత్యేకత ఇలాంటి ఎన్నో అద్భుతమైన ఫీచర్లు ఉండటం వల్లే వినియోగదారులు నివా భూపా వైపు మొగ్గు చూపుతున్నారని, బ్రాంచ్ మేనేజర్ కోటగిరి వంశీ తెలిపారు.

## కోటగుళ్ళకు రూ.80 వేలతో నాగేంద్ర సహిత అర్ధనారీశ్వర తొడుగు బహుకరణ

ప్రజాపక్షం/గణపురం:గణపురం మండల కేంద్రంలోని ప్రసిద్ధిగాంచిన చారిత్రక సంపద కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ కు ములుగు జిల్లా వెంకటాపురం మండలానికి చెందిన తొటిరెడ్డి భాస్కర్ రెడ్డి స్వర్ణలత దంపతులు ఆలయానికి నాగేంద్ర సహిత అర్ధనారీశ్వర తొడుగును రూ 80 వేలతో శుక్రవారం బహూకరించారు. ఈ సందర్భంగా భాస్కర్ రెడ్డి స్వర్ణలత దంపతులు స్వామివారికి ప్రత్యేక అభిషేకం నిర్వహించి పట్టు వస్త్రలను సమర్పించారు. పూజా కార్యక్రమాల అనంతరం ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు. ఆలయానికి అర్ధనారీశ్వర తొడుగును బహూకరించిన భాస్కర్ రెడ్డి, స్వర్ణలత దంపతులకు కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.ఈ కార్యక్రమంలో నగరంపల్లి మాజీ సర్పంచ్ మాదాడి సత్యలక్ష్మి నారాయణరెడ్డి, బైరెడ్డి మహేందర్ రెడ్డి ,రమాదేవి, కొమ్మెర శ్రీనివాస్ రెడ్డి శైలజ దంపతులు పాల్గొన్నారు.

## చిన్నారులకు అన్న ప్రసన్నం చేసిన సర్పంచ్

ప్రజాపక్షం/నెక్కొండ:నెక్కొండ మండలం దీక్షకుంట సెక్టార్‌లోని పనికర గ్రామ అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం నిర్వహించిన అన్నప్రసాన కార్యక్రమం ఆనందోత్సాహాల మధ్య సాగింది. గ్రామ సర్పంచ్ కోల లక్ష్మణ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ సూపర్‌వైజర్ కె హేమలత ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించిన సర్పంచ్ కోల లక్ష్మణ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీ వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి కట్టుబడి ఉందన్నారు. చిన్నారుల పౌష్టికాహారం, గర్భిణీ స్త్రీలు, బాలింతలకు అందిస్తున్న సేవలు గ్రామీణ స్థాయిలో ఎంతో ఉపయోగకరంగా మారాయని పేర్కొన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలు గ్రామ అభివృద్ధికి పునాది రాళ్లుగా నిలుస్తున్నాయని తెలిపారు. అదేవిధంగా ఎంఎల్‌ఏ దొంతి మాధవ రెడ్డి సహకారంతో అంగన్‌వాడీ కేంద్రానికి నూతన భవనం మంజూరు చేయించే దిశగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అంగన్‌వాడీ పథకాల వలన గ్రామాల్లో తల్లీ బిడ్డల ఆరోగ్యం మెరుగుపడుతుందని ఆయన కొనియాడారు. ఐసిడిఎస్ సూపర్‌వైజర్ హేమలత మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న పోషకాహారం, ప్రీ స్కూల్ విద్య, ఆరోగ్య సేవలను ప్రతి కుటుంబ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ మహిళా సంఘాల సిఏ వరగంటి కవిత, అంగన్‌వాడీ కార్యకర్త అరుణకుమారి, ఆయా ఉపేంద్ర, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు

ప్రజాపక్షం/జనగామ :జనగామ, స్టేషన్‌ఘనపూర్ మున్సిపాలిటీల ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రశాంతంగా జరిగిందని జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. జనగామలోని 30 వార్డులు, స్టేషన్‌ఘనపూర్‌లోని 18 వార్డులకు ఈ నెల 11న ఎన్నికలు జరగగా శుక్రవారం ఓట్ల లెక్కింపు జరిగిందని 16న చైర్మన్ల ఎన్నికలు జరగనుందన్నారు. కౌంటింగ్ ప్రశాంత వాతావరణంలో ఎలాంటి అవాంఛనీయన సంఘటనలు జరగకుండా జరిపించడంలో కృషి చేసిన వారికి అభినందనలు తెలిపారు. జనగామ మున్సిపాల్టి ఓట్ల లెక్కింపు హైదరాబాద్ రోడ్డులోని స్టేషన్‌ఘనపూర్ ఓట్ల లెక్కింపు తెలంగాణ సాంఘిక సంక్షేమ రెసిడెన్సియల్ పాఠశాల, కళాశాలలో జరిగిందన్నారు. సాధారణ అబ్జర్వర్ నరసింహారెడ్డితో కలిసి వెబ్ కాస్టింగ్, స్వయంగా కౌంటింగ్‌ను పరిశీలించడం జరిగిందన్నారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియను సజావుగా నిర్వంచుటకు కృషి చేసిన వారందరికి కృతజ్ఞతలు తెలిపారు.



## ఆంగ్ల భాషా దినోత్సవం

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** ప్రముఖ ఆంగ్లేయ కవయిత్రి సంఘ సేవా సంస్కర్త సరోజినీ నాయుడు జన్మదినాన్ని పురస్కరించుకొని హనుమకొండలోని పీఎంశ్రీ ప్రాక్టీ సింగ్ ఉన్నత పాఠశాలలో జాతీయ ఆంగ్ల భాషా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థినిలకు రంగోలి పోటీలను నిర్వహించారు. పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయులు యం. రోజా రాణి, లక్ష్మీణాచారి పాల్గొని ఆంగ్ల దినోత్సవం ప్రాశస్త్యాన్ని విద్యార్థినిలకు వివరించారు. పాఠశాల ఇన్ చార్జి హెడ్మాస్టర్ జగన్నాథం ఇతర ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు. గెలుపొందిన విద్యార్థినిలకు బహుమతి ప్రధానం చేశారు.

## అంగన్ వాడీ కేంద్రంలో సర్పంచ్ తనిఖీ

**ప్రజాపక్షం / వేలేరు :** వేలేరు మండలంలోని పీచర గ్రామంలోని ప్రాథమికపాఠశాల,అంగన్‌వాడీ కేంద్రాలను గ్రామసర్పంచ్ మరిజె అనితనర్సింగారావు శుక్రవారం భోజన రిజిస్టర్,బియ్యం ఆకస్మిక తనిఖీ చేశారు.ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ విద్యార్థులకు పాలు,గుడ్లతో పాటు సమతుల్యమైన ఆహారాన్ని అందించడంతోపాటు విద్యపట్ల శ్రద్ధ వహిస్తే ఊరుకునేదిలేదని ఉపాధ్యాయులు సమయపాలన పాటించి విద్యార్థులు విధిగా పాఠశాలకు వచ్చేవిధంగా చూడాలని కోరారు.కార్యక్రమంలో గ్రామపంచాయితీకార్యదర్శి రాజిరెడ్డి,పాఠశాలల ఉపాధ్యాయులు,అంగన్ వాడి టీచర్లు,ఆయాలు పాల్గొన్నారు.

## గుంతల మయమైన రోడ్డుకు చదును



**ప్రజాపక్షం / వేలేరు :** ఇటీవల మెంథాతుఫాన్ ప్రభావంతో వేలేరు మండలకేంద్రంలో పలుచోట్ల కొట్టుకుపోయిన రోడ్డుకు శుక్రవారం మొరం పోయించి చదును చేయించిన గ్రామసర్పంచ్ బిల్ల యాదగిరి.ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో ఇటీవల మెంథాతుఫాన్ ప్రభావంతో పలు రోడ్లు ధ్వంసం అయ్యాయని వాటిని మొరం పోయించి మరమ్మతులు చేయించడం జరుగుతోందని తెలిపారు.కార్యక్రమంలో ఉపసర్పంచ్ కోడూరి శ్రీకర్,వార్డు సభ్యుడు జన్నారపు లక్ష్మీ నారాయణ పాల్గొన్నారు.

# మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్‌కి కృతజ్ఞతలు



**ప్రజాపక్షం /ఎల్కతుర్తి:** హన్మకొండ జిల్లా హసన్ పర్తి మండలం మడిపల్లి గ్రామం నుండి ఎల్కతుర్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జంక్షన్ వరకు 5 కిలో మీటర్ల పొడవున డబుల్ లేన్ బీటీ రహదారి నిర్మాణానికి రూ.13.00 కోట్ల పరిపాలనా అనుమతి లభించిందని, హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం అధ్యక్షులు గొర్రె మహేందర్ ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ప్రత్యేక కృషి పట్టుదల ఫలితంగానే ఈ ప్రాజెక్టుకు ఆమోదం లభించిందని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ ఉత్తర్వు జీవో నెంబర్.205 శుక్రవారం మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ & అర్బన్ డెవలప్‌మెంట్ శాఖ ఈ పరిపాలనా అనుమతిని జారీ చేసినట్లు వెల్లడించారు.ఈ రహదారి నిర్మాణ పనులను కాకతీయ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ కూడా వరంగల్ ఆధ్వర్యంలో చేపట్టనున్నట్లు తెలిపారు. రహదారి అభివృద్ధి పూర్తయిన తర్వాత ప్రాంత ప్రజలకు రవాణా సౌకర్యాలు మెరుగుపడటమే కాకుండా వ్యాపార, విద్యా మరియు అత్యవసర సేవల రాకపోకలు సులభతరం అవుతాయని చెప్పారు.ప్రాంత అభివృద్ధి పట్ల ఎల్లప్పుడూ కట్టుబడి పనిచేస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కి ఎల్కతుర్తి మండల కాంగ్రెస్ పార్టీ తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని గొర్రె మహేందర్ తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు తీసుకురావాలని మన స్ఫూర్తిగా కోరుకుంటున్నామని ఆయన ఆకాంక్షించారు.

## కామ్రేడ్ రౌతు మనోహర్ ఆశయ సాధనకు పోరాడాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శి గాదె ప్రభాకర్ రెడ్డి

**ప్రజాపక్షం/పరకాల :** కామ్రేడ్ రౌతు మనోహర్ తుది శ్వాస వరకు సిపిఎం ఆశయ సాధన కోసం పనిచేసిన మహా నాయకుడు ఆయన ఆశయ సాధన కోసం పోరాటం చేయడమే ఆయనకు ఇచ్చే ఘనమైన నివాళులని సిపిఎం హనుమకొండ జిల్లా కార్యదర్శి గాదె ప్రభాకర్ రెడ్డి అన్నారు.శుక్రవారం వ్యవసాయ మార్కెట్ ఎదురుగా ఉన్న రౌతు మనోహర్ స్తూపం వద్ద కుటుంబ సభ్యులతో కలిసి ఘనంగా పూలమాలతో నివాళులర్పించారు.అనంతరం జరిగిన సభకు జిల్లా కమిటీ సభ్యులు దొగ్గల తిరుపతి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభాకర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ.... పరకాల ప్రాంతంలో మనోహర్ సిపిఎం నిర్మాతలలో ఒకరని ఆయన కొనియాడారు పేదలు వ్యవసాయ కూలీలు కార్మికులు హమాలీల కూలిపోరాటాలు ఇతర సమస్యల పరిష్కారం కోసం జీవితాంతం కృషి చేశారని ఆయన గుర్తు చేశారు. పార్టీ పత్రికను నడపడంలో చాలా కీలకంగా పని చేశారని ఇతర ప్రజా సంఘాలను నిర్మించడంలో కీలకపాత్ర పోషించాలని ఆయన అన్నారు ఆయన జీవితం మొత్తం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు నిర్వహించారని ఆయన గుర్తు చేశారు. బ్రతికి ఉన్నంతకాలం ప్రజలకు సేవ చేయడంతో పాటు మరణించిన తర్వాత తన భౌతిక దేహాన్ని సమాజానికి ఉపయోగపడే పద్ధతుల్లో కాకతీయ మెడికల్ కాలేజీ కి ఇవ్వడం ఆదర్శప్రాయం అని కొనియాడారు. తన కుమారులను సమాజం హితం కోసం పనిచేసేటట్లు తీర్చిదిద్దారని ఆయన అన్నారు. అనంతరం తన కుమారులైన సామాజిక ఉద్యమకారుడు రౌతు రమేష్ కుమార్ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ అజయ్ కుమార్ మాట్లాడుతూ నాన్న ఆశయం సాధన కోసం ఆయన చూపిన మార్గంలో పయనిస్తామని సమాజం పట్ల అవగాహన పెంపొందించే పద్ధతులలో తీర్చిదిద్దారని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మరో కుమారుడు శ్రీరాములు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొట్ల చక్రపాణి, సిపిఐ సీనియర్ నాయకులు ఇల్లందుల రాములు, సిపిఎం పట్టణ నాయకులు బొచ్చు కళ్యాణ్ బొచ్చు ఈశ్వర్, ఇతర ప్రజా సంఘాల నాయకులు నక్క చిరంజీవి లంక దాసరి అశోక్, బొట్ల ప్రభాకర్ లతోపాటు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## న్యాయంకోసం డిఎంఅండ్‌హెచ్‌ఒను వేడుకున్న బాధితురాలు

**ప్రజాపక్షం/వేలేరు :**వేలేరు మండలకేంద్రానికి చెందిన ఓ మహిళా న్యాయం చేయండని హనుమకొండ జిల్లా వైద్యఆరోగ్యశాఖఅధికారి డా,అప్పయ్యను శుక్రవారం వేడుకున్నారు.వేలేరు మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని హనుమకొండ జిల్లా వైద్యఆరోగ్యశాఖఅధికారి డా, అప్పయ్య ఆకస్మిక తనిఖీలో భాగంగా పిహెచ్‌సిలోని పలు రికార్డులను పరిశీలించడంతోపాటు మెడిసిన్ గదిలోని మెడిసిన్ పరిశీలించిన అనంతరం అదేగ్రామానికి చెందిన ఓమహిళా జనవరి నెలలో హనుమకొండలోని ప్రభుత్వ ప్రసూతి హాస్పిటల్‌లో ప్రసూతి కోసం వెల్లగా వైద్య సిబ్బంది నిర్లక్ష్యంతోనే పుట్టిన బాబు నెలరోజుల చికిత్స అనంతరం మరణించాదని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెల్లామని బోరున విలపించి నాకు న్యాయం చేయండని నాలాంటి ఇబ్బందులు పునరావృతం కాకుండాచూడాలని వేడుకున్నారు,ఈసందర్భంగా డా,అప్పయ్య మాట్లాడుతూ ఇట్టి సంఘటనపై విచారణ చేపట్టామని సంబందించినవారిని కఠినంగా శిక్షిస్తామని అన్నారు.వేలేరు మండలంలో లింగ నిష్పత్తి చాలా తక్కువగా ఉందని ఈమండలంలో అబార్షన్లు అధికముగా జరుగుతున్నాయని దీనిపై ప్రత్యేక దృష్టిపెట్టి విచారణ జరుపుతున్నామని అబార్షన్లకు బాధ్యులైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.గ్రామసర్పంచ్ బిల్ల యాదగిరి మాట్లాడుతూ వేలేరు మండలం మారుమూల ప్రాంతం ఇక్కడ ఎక్కువగా పేదవారు ఉన్నారు కనుక ఇక్కడి పిహెచ్‌సిలోని వైద్యసిబ్బంది సమయపాలన పాటించకపోవడం గర్భినీలకు సకాలంలో చికిత్సకు సంబందించిన అవగాహన కల్పించడంలో పూర్తిగా విఫలమవడమే కాకుండా ప్రసవాలు జరుగకపోవడం కారణంగా భావిస్తున్నామని తెలిపారు ఈహాస్పిటల్‌ను 24 హాస్పిటల్ గా మార్చే ప్రయత్నం చేసి అత్యవసర చికిత్స చేయడంతోపాటు ప్రసవాలు కూడా చేసి పేదప్రజలకు చికిత్స అందుబాటులో ఉండే విధంగా చూడాలని కోరారు.కార్యక్రమంలో జిల్లా వైద్యఆరోగ్యశాఖఅధికారి డా,అప్పయ్య,డా,వైశాలి,హెచ్‌వి ప్రభావతి,హెస్ కుమారస్వామి,ఫార్మసిస్టు విజయ,గ్రామసర్పంచ్ బిల్ల యాదగిరి,ఉపసర్పంచ్‌శ్రీకర్ పాల్గొన్నారు.

## మహిళా శక్తికి ప్రతీకగా నిలిచిన సరోజినీ నాయుడు

**ప్రజాపక్షం/నడికూడ:**నడికూడ మండలం చర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో కవి కోకిల సరోజినీ నాయుడు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్ తో పాటు ఉపాధ్యాయ బృందం నాయుడు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం అచ్చ సుదర్శన్ మాట్లాడుతూ భారత స్వాతంత్ర పోరాటంలో మహిళా శక్తికి ప్రతీకగా నిలిచిన సరోజిని నాయుడు అని,దేశం గర్వించదగిన అత్యుత్తమ కవయిత్రి అని,సరోజ దేవికి చిన్నతనం నుంచి కవిత్వం అంటే ఎంతో ఇష్టమని,వీలు చిక్కినప్పుడల్లా ప్రకృతి గురించి, తన తండ్రి వ్యక్తిత్వం గురించి, నిజాం దాతృత్వం గురించి,తన స్నేహితుల గురించి,అందమైన కవితలు రాసేదని,స్వయంగా పాడి వినిపించేదని,ఆమెది మధురమైన కంఠం అని,ఆమెకు చదువు కంటే కవితలు రాయడం అంటేనే ఇష్టమని1908 లో హైదరాబాదు నగరంలో మూసీ నదికి వరదలు వచ్చిన సమయంలో సరోజినీ నాయుడు చేపట్టిన సేవా కార్యక్రమానికి బ్రిటిష్ ప్రభుత్వం కైజర్ ఏ హిందూ అనే బంగారు పతకాన్ని బహూకరించిందని స్వాతంత్ర్య అనంతరం సరోజినీ నాయుడు ఉత్తరప్రదేశ్ గవర్నర్గా పనిచేసిన భారతదేశం తొలి మహిళగా గుర్తింపు పొందారానీ తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కంచరాజు కుమార్,రామకృష్ణ విద్యా వాలంటీర్ అక్షయ,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పులిగిల్లలో పాఠశాలలో ఇంగ్లీష్ లాంగ్వేజ్ డే

**ప్రజాపక్షం/నడికూడ:**సరోజినీ నాయుడు పుట్టినరోజు సందర్భంగా నడికూడ మండలం పులిగిల్ల గ్రామ ప్రాథమికున్నత పాఠశాలలో ఘనంగా ఇంగ్లీష్ లాంగ్వేజ్ డే నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు కటుకోజ్వల సతీష్ మాట్లాడుతూ సరోజిని నాయుడు గొప్ప కవయిత్రి,స్వాతంత్ర్య సమరయోధురాలు,మంచి వక్త అని వివరించారు.ఆమెను "నైటింగేల్ ఆఫ్ ఇండియా"గా పిలుస్తారని ఆంగ్ల భాష ప్రాముఖ్యతను వివరించి,విద్యార్థులు రోజూ ఇంగ్లీష్ మాట్లాడే అలవాటు చేసుకోవాలని సూచించారు.ఇంగ్లీష్ భాష ద్వారా ప్రపంచంతో అనుసంధానం సాధ్యమవుతుందని తెలిపారు.విద్యార్థులు ఇంగ్లీష్‌లో ప్రసంగాలు, పాటలు,స్కిట్స్,పద్యాలు ప్రదర్శించి అందరినీ ఆకట్టుకున్నారు.ఉపాధ్యాయులు ఉమ,పద్మ,కవిత,ప్రదీప్, రాజేష్ ,నిరోషా కార్తీక్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## యుగేందర్ కుటుంబానికి రూ. 50వేల ఆర్థిక సాయం



**ప్రజాపక్షం/ హసన్ పర్తి :** కొత్తపల్లి గ్రామానికి చెందిన కొత్తూరు పంబాల యుగేందర్ ఇటీవల అకాల మరణం చెందగా ఆయన కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగాలేదని తెలుసుకున్న నేపథ్యంలో, మల్లారెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ గాజు కృష్ణవేణి, యుగేందర్ యాదవ్, కొత్తపల్లి గ్రామ సర్పంచ్ దండి సాంబయ్యల ఆధ్వర్యంలో రెండు గ్రామాల యువకులు యువజన సంఘాలు, గ్రామ పెద్దలు అందరూ కలిసి రూ. 50,000 ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ముందుండి నడిపించిన రెండు గ్రామాల సర్పంచులకు, యువ నాయకులకు, అలాగే ఆర్థిక సహాయం అందించిన ప్రతి యువకుడికి కొత్తూరు యుగేందర్ కుటుంబం తరపున కుటుంబ సభ్యులు పేరు పేరున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు.భవిష్యత్తులో కూడా ఇలాంటి మానవీయ కార్యక్రమాలకు రెండు గ్రామాల యువకులు, గ్రామ పెద్దలు ఇదే విధంగా ముందుకు రావాలని కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమాన్ని ముందుండి నడిపించిన ఇరు గ్రామాల సర్పంచులకు, యువ నాయకులు దారా రాకేష్,ఇజ్జిగిరి సంబశివుడు,కొడారి నరేష్, ఆరెపల్లి రాజులకు, రెండు గ్రామాల యువకులకు, పెద్దలకు ఆర్థిక సహకారం అందించడం జరిగింది.

## లెప్రసీ వ్యాధి పట్ల అపోహలు వీడాలి

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** లెప్రసీ వ్యాధి పట్ల అపోహలు వీడాలని, తొలి దశలోనే గుర్తించి 6 నెలలు ఎండీటీ చికిత్స తీసుకోవడం ద్వారా వ్యాధిని పూర్తిగా నయం చేయవచ్చునని ఎంజీఎం సూపరింటెండెంట్ డాక్టర్ హరీష్ చంద్రా రెడ్డి సూచించారు. శుక్రవారం వైద్య ఆరోగ్య శాఖ ద్వారా స్పర్శ్ లెప్రసీ అవగాహన పక్షోత్సవం ముగింపు రోజున ఎంజీఎం హాస్పిటల్ లోని టెంపరరీ హాస్పిటలైజేషన్ వార్డులో నిర్వహించిన కార్యక్రమంలో హనుమకొండ డిఎంహెచ్ఓ డాక్టర్ ఏ అప్పయ్యతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో వైద్య ఆరోగ్య సిబ్బంది సర్వే నిర్వహించినప్పుడు స్పర్శ లేని రాగి రంగు మచ్చలు , కనురెప్పలు మూతపడకపోవడం, అరచేతులు, అరికాలలో స్పర్శ లేకపోవడం లాంటి లక్షణాలు గుర్తించినట్లయితే వారికి తెలియజేయాలని, లేదా ఎంజీఎంలో నైనా పరీక్షలనిమిత్తం రావచ్చని ఆయన సూచించారు.ఈ సందర్భంగా హనుమకొండ డిఎంహెచ్ఓ డాక్టర్ ఏ అప్పయ్య మాట్లాడుతూ డిసెంబర్ నెలలో 18 నుండి 30 వరకు క్షేత్రస్థాయిలో ఏఎన్ఎంలు,ఆశాలు సూపర్వైజర్లు ఇంటింటికి తిరిగి ఎల్సిడిసి సర్వే నిర్వహించడం జరిగిందని, అందులో భాగంగా లక్షణాలు ఉన్న 2582 అనుమానితులను గుర్తించి ఇప్పటివరకు వ్యాధి నిర్ధారణ (12) మందికి చికిత్స అందించడం జరుగుతున్నదని అన్నారు. అలాగే లెప్రసీ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్ష తగదని, సేవలందించిన మహాత్మా గాంధీ వర్ధంతి జనవరి 30 నుండి శుక్రవారం వరకు స్పర్శ్ కార్యక్రమంలో భాగంగా ప్రజలకు, విద్యార్థులకు కూడా అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. తొలి దశలోనే లక్షణాలు గుర్తించి చికిత్స అందించడం వల్ల అంగవైకల్యం రాకుండా కాపాడుకోవచ్చు అన్నారు. టీహెచ్‌ఎస్ వార్డులో చికిత్స పొందుతున్న పేషెంట్లకు వైద్య ఆరోగ్య శాఖ వారిచే పండ్లు, బ్రెడ్, టిఫిన్ బాక్సులు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ అశ్విని, జిల్లా మాస్ మీడియా అధికారి వి.అశోక్ రెడ్డి, హెల్త్ ఎడ్యుకేషన్ అధికారి ఎస్ శ్రీనివాస్ హనుమకొండ, వరంగల్ జిల్లాల డిపిఎంవోలు సతీష్ రెడ్డి రవీందర్,అనుపమ,వెంకన్న ,జయరాజ్, నర్సింగ్ ఆఫీసర్ జ్యోతి, ఎం.ఎన్.ఓ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

**డైక్, డి అడిక్షన్ సెంటర్ సందర్శించిన సూపరింటెండెంట్, డిఎంహెచ్ఓ**

అనంతరం ఎంజీఎం సూపరింటెండెంట్ డాక్టర్ హరిచంద్ర రెడ్డితో పాటు హనుమకొండ డిఎంహెచ్ఓ డాక్టర్ ఏ.అప్పయ్య డిస్ట్రిక్ట్ ఎర్లీ ఇంటర్వెన్షన్ సెంటర్ (డైక్) ను సందర్శించి ఆర్ బిఎస్ కే బృందాల ద్వారా రిఫర్ చేసినటువంటి విద్యార్థులకు అందిస్తున్న సేవలను గురించి డైక్ మేనేజర్ అడిగి తెలుసుకుని రికార్డుల సుపరిశీలించారు. డైక్ పిల్లల వైద్య నిపుణులు, సిబ్బంది పాల్గొన్నారు.

# వెల్దుర్తి పాఠశాలలో స్వయం పాలన దినోత్సవం



ప్రజాపక్షం/వెల్దుర్తి:జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెల్దుర్తి యందు స్వయం పరిపాల దినోత్సవం జరుపుకోవడం జరిగింది. స్వయం పరిపాలన దినోత్సవం లో ప్రధానోపాధ్యాయులుగా యస్.రేశ్వంత్, కలెక్టర్ గా ఆర్.లిప్సిక, ఆర్‌జెడి గా ఏ.హాశ్విత, మండల విద్యాశాఖ అధికారి గా జె.శ్రీలేఖ, డిఇఓ గా యన్.రుచిత, ఉపాధ్యాయులుగా సుస్మిత, అక్షయ, పల్లవి, సాయి ప్రదీప్, విజ్ఞసాయి మరియు ఇతరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వెంకట స్వామి నరసింహారెడ్డి, చార్లెస్, జయ సుధ,పద్మజ, అమూల్య, రాధిక,పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# సామ్యతండాలో వివాహిత ఆత్మహత్య..

ప్రజాపక్షం/శివ్వంపేట: మండలంలోని చిన్న గొట్టిముక్ల గ్రామపంచాయతీ పరిధిలోని సామ్యతండాలో వివాహిత ఆత్మహత్య చేసుకున్న సంఘటన గురువారం రాత్రి చోటుచేసుకుంది. ఎస్సై మధుకర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం బొజ్యతండా గ్రామపంచాయతీ పరిధిలోని హరిదాస్‌తండాకు చెందిన బానోత్ దుర్గ్యనాయక్, శాంతి దంపతుల కూతురు మౌని (20)ను సామ్యతండాకు చెందిన పాత్‌లోత్ అజయ్‌కు ఇచ్చి గత ఏడాది క్రితం వివాహం జరిపించారు. కడుపునొప్పి భరించలేక గురువారం రాత్రి మౌని ఇంటిలోని వెంటిలేటర్‌కు చున్నితో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్టు మృతిరాలి తండ్రి దుర్గ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్‌ఐ తెలిపారు. మౌనికను అత్తింటివారే హత్యచేసి ఆత్మహత్యగా చిత్రీకరించారని బంధువులు అనుమానం వ్యక్తం చేశారు. ఘటన స్థలానికి పోలీసులు చేరుకొని వివారాలు సేరించి శవాన్ని పోస్టుమార్దం నిమిత్తం నర్సాపూర్ ఆసుపత్రికి తరలించారు.

# నిజాంపేటలో కాంగ్రెస్ నాయకుల సంబరాలు

ప్రజాపక్షం/నిజాంపేట్:రామాయంపేట మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా మెజార్టీ సాధించినందుకు నిజాంపేట మండల కేంద్రం లోని కొత్త బస్టాప్ లో కాంగ్రెస్ నాయకులు టపాకాయలు కాల్చుతూ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సినియర్ నాయకులు రామాయంపేట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అమర సేనారెడ్డి మాట్లాడుతూ రామాయంపేటలో కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మెజార్టీ సాధించినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. మెదక్ మున్సిపల్ చైర్మన్ పీఠం కూడా కాంగ్రెస్ కైవసం చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. వచ్చే ఎంపీటీసి జడ్పిటిసి ఎన్నికలలో కూడా జిల్లా పరిషత్తు చైర్మన్ పీఠం కూడా కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందన్నారు. ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావ్, మైనంపల్లి హనుమంతరావు సహకారంతో మండలాన్ని గ్రామాలను అభివృద్ధి చేసుకుంటామన్నారు. 10 సంవత్సరాలు బిఆర్ఎస్ అధికారంలో ఉండి కూడా ఏమీ అభివృద్ధి చేయలేదన్నారు. ఇప్పటికైనా బిఆర్ఎస్ నాయకులు కళ్ళు తెరవాలన్నారు. ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లను



కట్టించిన ఘనత ఎమ్మెల్యే రోహిత్ రావ్ కే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెల్దుర్తి వెంకటేష్ గౌడ్, సర్పంచుల ఫోరం అధ్యక్షులు భాను ప్రకాష్ రెడ్డి, మండల సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షులు బొమ్మెన మల్లేశం, గ్రామ అధ్యక్షులు బాబు, పంజా మహేందర్, పంజా బాబు, కాసిం పూర్ సర్పంచ్ రామచందర్ నాయక్, మధుసూదన్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, వినోద్ నాయక్, శ్రీనివాస్ నాయక్, చల్మెడ ఉపసర్పంచ్ ఆకుల మహేందర్, కోమ్మట సుధాకర్, గరుగుల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# చైన్ స్నాచింగ్ ఘటనలో వేగంగా స్పందించిన పోలీసులు

ప్రజాపక్షం/టేక్మాల్:టేక్మాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన చైన్ స్నాచింగ్ ఘటనలో నిందితులను పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించిన్నట్లు ఎస్ఐ అరవింద్ వెల్లడించారు. వివరాల ప్రకారం తంప్లూర్ గ్రామానికి చెందిన శ్యామల అనే మహిళ పొలం పనులు ముగించుకుని ఇంటికి వస్తుండగా, గుర్తుతెలియని ఇద్దరు వ్యక్తులు ఆమె మెడలో ఉన్న మూడు తులాల బంగారు గొలుసును అపహరించి అక్కడి నుండి పరారయ్యారు. బాధితురాలు వెంటనే పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేపట్టారు. సాంకేతిక ఆధారాలు, సమాచార సేకరణ ఆధారంగా నిందితులైన పాపయ్య, పోచయ్య గా గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి దొంగిలించిన మూడు తులాల బంగారు గొలుసును స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితులను న్యాయస్థానంలో హాజరుపరచగా రిమాండ్‌కు తరలించారు.



బంగారం ధరలు పెరుగుతున్న నేపథ్యంలో చైన్ స్నాచింగ్ ఘటనలు అధికమవుతున్నాయని ఎస్ఐ అరవింద్ తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఒంటరిగా ప్రయాణించే సమయంలో జాగ్రత్తలు పాటించాలని, అనుమానాస్పద వ్యక్తులు కనిపించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

# సిఎంకప్ క్రీడల్లో రాష్ట్రస్థాయికి ఎంపికైన జెడ్‌పిపిహెచ్‌ఎస్ విద్యార్థులు

ప్రజాపక్షం/అల్లాదుర్గం:సిఎం కప్ క్రీడల్లో భాగంగా జిల్లా స్థాయి ఆటల పోటీల్లో అల్లాదుర్గం జడ్పీపిహెచ్ఎస్, తో పాటు బాలికల ప్రాథమిక పాఠశాల విద్యార్థినిలు జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. గురువారం మెదక్ లో జరిగిన లో జరిగిన జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలో అల్లాదుర్గం జెడ్‌పిహెచ్ఎస్, ప్రాథమిక ఉన్నత పాఠశాల లకు చెందిన విద్యార్థినీలు సానా అంజు, ఆఫ్రిన్, మౌనిక లు వాలీబాల్ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మల్లయ్య, ఎంపీడీవో వేద ప్రకాశ్ రెడ్డి, గ్రామ సర్పంచ్ సౌమ్య సురేష్ గౌడ్ విద్యార్థులను అభినందించారు. సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రణించి పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు.



విద్యార్థులు క్రీడల్లో రాణించేందుకు తోడ్పాటు అందించిన ఫిజికల్ డైరెక్టర్ ప్రదీప్ రెడ్డిని అభినందించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ కళాయి పాండు, ప్రధానోపాధ్యాయులు స్వప్న, నాగరాజు, ఉపాధ్యాయులు రఘురాములు, శ్రీనివాసరావు, మహేష్, మీరాబాయి, సురేఖ, ఉమా, బేబీ తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజల్లో ఆర్థిక సాక్షరతపై 2కె రన్




ప్రజాపక్షం/వెల్దుర్తి:2026 సందర్భంగా ఎల్దుర్తి మండల కేంద్రంలో ఈ రోజు 2K రన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశ్యం ప్రజల్లో ఆర్థిక సాక్షరతపై అవగాహన పెంపొందించడం, సురక్షిత బ్యాంకింగ్ విధానాలను ప్రోత్సహించడం, బ్యాంకింగ్ సేవల వినియోగంలో జాగ్రత్తలు పాటించేలా చైతన్యం కల్పించడం మరియు డిజిటల్ లావాదేవీలలో భద్రతా ప్రమాణాలను వివరించడం. ప్రస్తుతం పెరుగుతున్న సైబర్ మోసాలు, డిజిటల్ అరెస్టులు, మనీ మ్యూల్ వంటి ఆర్థిక నేరాల నివారణపై ప్రజలకు స్పష్టమైన అవగాహన కల్పించడం ఈ కార్యక్రమంలో ముఖ్య భాగంగా నిలిచింది. అదనంగా కేవైసి రీ కేవైసి సి కేవైసి ప్రక్రియల ప్రాముఖ్యత, ఖాతాదారులు తమ వ్యక్తిగత మరియు బ్యాంకు వివరాలను సకాలంలో నవీకరించుకోవలసిన అవసరం, అనధికారిక వ్యక్తులతో, ఓటిపి పిన్ పాస్‌వర్డ్ వంటి గోప్య సమాచారం పంచుకోరాదనే విషయాలపై విస్తృతంగా తెలియజేయబడింది. ఈ కార్యక్రమంలో సిబిఐ బ్యాంకు మేనేజర్, టిజిబి బ్యాంకు మేనేజర్ పాల్గొని ఆర్థిక సాక్షరత యొక్క ప్రాధాన్యతను వివరించారు. సిఎఫ్ఎల్ కౌన్సిలర్లు నాగేందర్, శ్రీనివాస్, సుధాకర్ బ్యాంకు సిబ్బంది,పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ పంటలతో మంచి దిగుబడులు

ప్రజాపక్షం/నర్సాపూర్:నర్సాపూర్ మండలంలోని కొండాపూర్ గ్రామంలో మన్నె రాజు అనె రైతు 2.20 ఎకరాల వరి క్షేత్రంలో ఆయిల్ పామ్ మొక్కలను నాటడం జరిగింది. ఈ పంట సాగుకు ప్రభుత్వం సబ్సిడీ రూపంలో 200 రూపాయలు ఉన్న మొక్కలను 20 రూపాయలకు అందజేయడం జరుగుతుంది. డ్రిప్ సబ్సిడీ ఎస్సి ఎస్టి రైతులకు 100 గానూ జనరల్ రైతులకి 90 వరకు రాయితీ ఇస్తున్నది. ఆయిల్ పామ్ సాగు ప్రోత్సహించే దిశగా రైతు భరోసా తో పాటు ప్రభుత్వం అంతర పంటలు వేసుకోవడానికి ఎకరానికి 2100 మరియు ఎరువులకు 2100 రూపాయలు అందించడం జారుతుంది. ఆయిల్ పామ్ పంట వేసుకోవడం వలన మంచి రాబడి పొంది రైతులు అభివృద్ధి చెందడానికి వీలవుతుంది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిణి దీపిక, లీవ్ ఫామ్ రిసోర్సెస్ కంపెనీ టెక్నికల్ పర్సన్ అజయ్ మరియు రైతులు పాల్గొన్నారు.

# మురికి కాలువల వెంబడి శానిటైజేషన్

ప్రజాపక్షం/నిజాంపేట్:మురికి కాలువల వెంబడి శానిటైజేషన్ నిర్వహించారు. నిజాంపేట మండలం రాంపూర్ గ్రామంలో శుక్రవారం గ్రామ సర్పంచ్ పొన్నబోయిన ప్రవీణ్, కార్యదర్శి చంద్రహస్ ఆధ్వర్యంలో ఫ్రై డే డ్రై డే సందర్భంగా మురికి కాల్వ వెంబడి శానిటైజేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, సిజనల్ వ్యాధులు ప్రబలకుండా గ్రామంలో ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. అలాగే గ్రామస్తులకు తడి, పొడి చెత్తపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు.

# రామాయంపేట మున్సిపాలిటీని కైవసం చేసుకున్న కాంగ్రెస్

ప్రజాపక్షం/రామాయంపేట: రామాయంపేట మున్సిపాలిటికి జరిగిన ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ 8 స్థానాలు కైవసం చేసుకొని చైర్మన్ పీఠాన్ని దక్కించుకుంది. 12వార్డులకు జరిగిన ఎన్నికల్లో 8వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులు, 3 వార్డుల్లో బిఆర్ఎస్ అభ్యర్థులు, 1 వార్డులో బిజేపి అభ్యర్థి గెలుపొందారు. మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రంలో ఉదయం 8గంటల నుండి కౌంటింగ్ కొనసాగింది. మొదటి రౌండ్‌లో 3 స్థానాలు కాంగ్రెస్ కైవసం చేసుకుంటే 1 స్థానం బిఆర్ఎస్ కైవసం చేసుకుంది. రెండో రౌండ్‌లో 1 కాంగ్రెస్, 2 బిఆర్ఎస్, 1 బిజేపి కైవసం చేసుకుంది. 3వ రౌండ్‌లో నాలుగు స్థానాలను కాంగ్రెస్ కైవసం చేసుకుంది. కాంగ్రెస్ పార్టీ చైర్మన్ అభ్యర్థిగా 1వ వార్డు నుండి బరిలో నిలిచిన గజవాడ లావణ్య నాగరాజు తన సమీప ప్రత్యర్థి పాతూరి అనుపమపై 281 ఓట్ల మెజారిటితో విజయం సాదించారు. కాంగ్రెస్ అభ్యర్థి గజవాడ లావణ్యకు 663 ఓట్లు, బిఆర్ఎస్ అభ్యర్థి పాతూరి అనుపమకు 382 ఓట్లు, బిజేపి అభ్యర్థి భైరం లావణ్యకు 25 ఓట్లు పోలయ్యాయి. 2వ వార్డులో బిఆర్ఎస్ అభ్యర్థి తన సమీప ప్రత్యర్థి స్వతంత్ర అభ్యర్థి కొక్కు అఖిల్‌కుమార్‌పై 26 ఓట్ల మెజారిటితో గెలుపొందారు. బిజేపి అభ్యర్థి కొత్తపల్లి స్వప్నకు 218 ఓట్లు, కాంగ్రెస్ అభ్యర్థి మాందాపురం సుకుమార్‌కు 206 ఓట్లు పోలయ్యాయి. 3వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి గుగులోతు రవి తన సమీప ప్రత్యర్థి బిఆర్ఎస్ అభ్యర్థి లంబాడి శ్రీనివాస్‌పై 19 ఓట్ల మెజారిటితో గెలుపొందారు. బిజేపి అభ్యర్థి రమావత్ హర్‌దీప్‌కు 230 ఓట్లు, స్వతంత్ర అభ్యర్థి కెంసారం స్వామికి 103 ఓట్లు పోలయ్యాయి. 4వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి తన సమీప ప్రత్యర్థి బిఆర్ఎస్ అభ్యర్థి పాతూరి ప్రభావతిపై 139 ఓట్ల మెజారిటితో విజయం సాదించారు. బిజేపి అభ్యర్థి ఎరుపుల మమతకు 197 ఓట్లు పోలయ్యాయి. 5వ వార్డులో బిఆర్ఎస్ అభ్యర్థి చౌదరి చరిత తన సమీప ప్రత్యర్థి బిజేపి అభ్యర్థి పబ్బ చంద్రకళపై 155 ఓట్ల తేడాతో విజయం సాదించారు. కాంగ్రెస్ అభ్యర్థి ఏసుగారి పుష్పాంజలికి 173 ఓట్లు, స్వతంత్ర అభ్యర్థి చింతల బాలమణికి 91 ఓట్లు పోలయ్యాయి. 6వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి పుట్టి సందీప్ తన సమీప బిఆర్











ఎస్ అభ్యర్థి మద్దూరి బానుచందర్‌పై 13 ఓట్ల తేడాతో గెలుపొందారు. 7వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి గజవాడ నాగరాజు తన సమీప బిజేపి అభ్యర్థి గోపిశెట్టి అనంతలక్ష్మి పై 185 ఓట్ల తేడాతో విజయం సాదించారు. 8వ వార్డులో బిజేపి అభ్యర్థి జంగంపల్లి శంకర్‌గౌడ్ తన సమీప బిఆర్ఎస్ అభ్యర్థి జొన్నల బాలుపై 202 ఓట్ల తేడాతో గెలుపొందారు. 9వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి దేవుని రంజిత్ తన సమీప బిఆర్ఎస్ అభ్యర్థి బసన్నపల్లి మల్లేశంపై 97 ఓట్ల తేడాతో గెలుపొందారు. 10వ వార్డులో బిఆర్ఎస్ అభ్యర్థి మద్దెల మాదవి రమేష్ తన సమీప బిజేపి అభ్యర్థి దోమకొండ తిరుమల రాములుపై 39 ఓట్ల మెజారిటితో విజయం సాదించారు. 11వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి డాకి శ్యామల స్వామి తన సమీప బిజేపి అభ్యర్థి అక్కల బాలమణిపై 144 ఓట్ల మెజారిటితో గెలుపొందారు. 12 వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి పోచమ్మల నవనీత గణేష్ తన సమీప ప్రత్యర్థి బిఆర్ఎస్ అభ్యర్థి పుట్టి విజయలక్ష్మి యాదగిరిపై 242 ఓట్ల మెజారిటితో విజయం సాదించారు. అత్యధికంగా చైర్మెన్ అభ్యర్థి గజవాడ లావణ్య 281 ఓట్ల మెజారిటి సాదించారు. అత్యధిక స్థానాలు గెలిచి చైర్మెన్ పీఠాన్ని దక్కించుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు టపాకాయలు కాల్చి సంబురాలు జరుపుకున్నారు. కౌంటింగ్ కేంద్రం వద్ద ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా పోలీసులు మూడంచెల భద్రత ఏర్పాటు చేశారు.

## మనోజ్-నిస్సిల నిశ్చితార్థం

### హాజరైన కాంగ్రెస్ నాయకులు



**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** బెజగం మనోజ్, నిస్సిల నిశ్చితార్థ వేడుక శుక్రవారం చేర్యాలలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో అత్యంత వైభవంగా జరిగింది. ఈ వేడుకకు మండల కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు కల్లెం నరేష్, తెలంగాణ ఉద్యమకారిణి కల్లెం శైలజ హాజరయ్యారు. వారితోపాటు ఎస్సీ సంఘం మాజీ అధ్యక్షులు మల్లేష్, రమ సత్తయ్యలు వేడుకకు విచ్చేసి నూతన వధువరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పలువురు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఆంగ్ల భాషా దినోత్సవం



**ప్రజాపక్షం/దేవరుప్పుల:** సరోజిని నాయుడు జయంతిని పురస్కరించుకుని మండల కేంద్రంలోని శ్రీ సాయి ప్రశాంతి విద్యా నికేతన్ పాఠశాలలో ఆంగ్ల బాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాసాలు, నాటికలు నిర్వహించారు. కరెస్పాండెంట్ తోటకూరి పాండు కృష్ణ మాట్లాడుతూ సరోజిని నాయుడు భారత జాతీయ కాంగ్రెస్ తొలి మహిళా అధ్యక్షురాలిగా పనిచేశారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ స్వప్నతోపాటు ఉపాధ్యాయులు రవీందర్, ఉమ, మానస, పద్మ, లావణ్య, దామిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## అంగన్వాడీలో అన్నప్రాసన...



**ప్రజాపక్షం/సిద్దిపేటఅర్బన్:**అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు అందించే పౌష్టికాహారంతో పాటు విద్యా భోధనకు సంబంధించిన అవకాశాలను తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోని చిన్నారులను అంగన్వాడికేంద్రంలో చేర్పించాలని సిద్దిపేట అర్భన్ మండలం మిట్టపల్లి గ్రామ సర్పంచ్ చింతల శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శుక్రవారం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రం 2లో చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి విజయ్ కుమార్,అంగన్వాడీ టీచర్ పద్మ ఉప సర్పంచ్ వాణీ కిషన్,వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# వర్ధన్నపేటలో హంగ్ ..కింగ్ మేకర్‌గా స్వతంత్ర అభ్యర్థి..

**ప్రజాపక్షం/వర్ధన్నపేట:**రాజకీయ వర్గాల్లో ఆసక్తి రేకెత్తించిన వ ర్ధన్నపేట మున్సిపాలిటీ ఎన్నికల ఫలితాలు వెలువడ్డాయి. ఇ క్క డ ఏ పార్టీకి స్పష్టమైన మెజారిటి రాకపోవడంతో హంగ్ ఏర్పడింది, మొత్తం 12 వార్డులకు గానూ బిఆర్ఎస్ 6 స్థానాలను గె లుచుకోగా, కాంగ్రెస్ 5 స్థానాల్లో విజయం సాధించింది, ఇక 5 వ వార్డు నుంచి స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగిన శిభారాణి ఘనవిజయం సాధించి, మున్సిపల్ పీఠన్ని నిర్ణయించే కింగ్ మేకర్‌గా అవతరించారు. హోరా హోరిగా సాగిన పోరు ఉద యం నుంచి ఉత్కంఠభరితంగా సాగిన కౌంటింగ్‌లో అభ్యర్థుల మధ్య గట్టి పోటీ కనిపించింది. ముఖ్యంగా 12వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి వాణి కేవలం 12 ఓట్లతో గట్టేక్కడం, 11వ వా ర్డులో బీఆర్ఎస్ అభ్యర్థి కుమారస్వామి 21 ఓట్లతో గెలవడం గమనార్హం.

**విజేతల వివరాలు**

1వ వార్డు బెజ్జం పాపారావు కాంగ్రెస్ పార్టీ78 మెజారిటీ, 2వ వార్డు బానోతు జ్యోతిబిఆర్ఎస్ 100 మెజారిటీ,3వ వార్డు గుజ్జ రాఘవ రావు బిఆర్ఎస్ 40 మెజారిటీ, 4వ వార్డు నునావత్ క మిలి కాంగ్రెస్ పార్టీ 125 మెజారిటీ, 5వ వార్డు శిభారాణి స్వ తంత్ర విజయం,6వ వార్డు మాలోత్ దేవేందర్ కాంగ్రెస్ పార్టీ 1 26 మెజారిటీ, 7వ వార్డు తిరుపతి సురేష్ బిఆర్ఎస్‌పార్టీ 86 మెజారిటీ, 8వ వార్డు పాలకుర్తి సారంగపాణి కాంగ్రెస్ పార్టీ 97 మెజారిటీ, 9వ వార్డు సింగరబోయిన రమబిఆర్ఎస్ పార్టీ 75 మెజారిటీ, 10వ వార్డు తుమ్మల అరుణబిఆర్ఎస్ పార్టీ 54 మె జారిటీ, 11వ వార్డు సిలువేరు కుమారస్వామి బిఆర్ఎస్ 21 మె జారిటీ, 12వ వార్డు తిరుపల్లి వాణి కాంగ్రెస్ పార్టీ 12 మెజారి టీ,పార్టీల బలాబలాలుబిఆర్ఎస్‌పార్టీ 6, కాంగ్రెస్ పార్టీ 5, స్వతంత్ర 1,

**శిభారాణి మద్దతు ఎవరికి..?**

మున్సిపల్ చైర్మన్ పీఠం దక్కాలంటే కనీసం 7 మంది కౌన్సిలర్ల మద్దతు అవసరం కాగా, కాంగ్రెస్‌కు ఇద్దరి మద్దతు కావాలి. స్వతంత్ర అభ్యర్థి శిభారాణి ఎటు మొగ్గ చూపుతారనే అంశంపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.

# దుబ్బాక మున్సిపాలిటీ బిఆర్ఎస్ కైవసం...



**ప్రజాపక్షం/దుబ్బాక:** దుబ్బాక మున్సిపాలిటీ ఎన్నికల్లో భాగంగా మున్సిపాలిటీని బీఆర్ఎస్ కైవసం చేసుకుంది. మున్సిపాలిటీలో 20 వార్డులకు గాను బిఆర్ఎస్ 11 గెలుచుకోగా, కాంగ్రెస్ 04, బిజెపీ02, స్వతంత్ర 02, ఏఐఎఫ్ బీ అభ్యర్థి ఒక్కరు గెలుపొందారు. 1 వార్డు రమ్య(బీఆర్ఎస్), 2వ వార్డు కనకరాజు(బీజేపీ) 3వ వార్డు కంకనాల ఎల్లవ్వ(బిఆర్ఎస్), 4వ వార్డు అధికం బాలకిషన్ గౌడ్(బిఆర్ఎస్), 5వ వార్డు నిరోష(బిఆర్ఎస్), 6వ వార్డు మూర్తి సంధ్యరాణి(బిఆర్ఎస్), 7వ వార్డు శోభారాణి(బిఆర్ఎస్), 8వ వార్డు సాయి(బిజెపి), 9 వ వార్డు వనం రమేష్(బిఆర్ఎస్), 10 వవార్డు బడుగురాజు(ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్)11 శ్రీకాంత్( స్వతంత్ర), 12 బండి శ్రీలేఖ(బిఆర్ఎస్)13 ఆస సులోచన(బిఆర్ ఎస్)14 వ వార్డు తునికి సురేష్( కాంగ్రెస్), 15వ వార్డు ఆనంతుల భాగ్యమ్మ( కాంగ్రెస్), 16వ వార్డు దేవుని రాజు(బిఆర్ఎస్)17వ వార్డు చాంద్‌మియా( స్వతంత్ర), 18వ వార్డు శ్రీరాం సరస్వతీ( కాంగ్రెస్), 19వ వార్డు శ్రీరాం సంగీత(బిఆర్ఎస్) 20వ వార్డు ఐరేని అఖిల( కాంగ్రెస్ ) విజయం సాధించా రు. మూడోవ వార్డుకు చెందిన బిఆర్ఎస్ ఆభ్యర్థి ఎల్లవ్వకు 266ఓట్లు, బిజెపి అభ్యర్ధికి 266 సమానం రావడంతో అధికారులు డ్రా తీసి ఎల్లవ్వను గెలిచినట్లు ప్రకటించారు. దుబ్బాక మున్సిపల్ ఎన్నికల్లో జాగృతి కవిత బలపరచిన 10 వార్డు అభ్యర్థి బడుగు రాజు ఆల్ ఇండియా ఫార్వర్డ బ్లాక్ తరుపున జిల్లాలో తొలి విజయం సాధించారు.

# మున్సిపల్ ఎన్నికల్లో మిశ్రమ ఫలితాలు

### కాంగ్రెస్ కు 6, బీఆర్ఎస్ కు 5, బిజెపికి 4 స్థానాలు కైవసం

**ప్రజాపక్షం/నర్సాపూర్:**నర్సాపూర్ మున్సిపల్ రెండవ సాధారణ ఎన్నికలలో భాగంగా శుక్రవారం నర్సాపూర్ సమీపంలోని బివిఆర్ రాజు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ ను నిర్వహించారు. ఈ కౌంటింగ్ లో నర్సాపూర్ మున్సిపల్ పరిధిలోని 15 కౌన్సిలర్ వార్డులలో పోలైన ఓట్లను లెక్కించారు. ఈ సందర్భంగా ఈ ఓట్ల లెక్కింపులో మూడు రౌండ్లలో వార్డుల వారీగా ఒక్క రౌండ్ కు ఐదు వార్డుల చొప్పున ఓట్లను లెక్కింపు చేయడం జరిగింది. ఈ ఓట్ల లెక్కింపులో అధికార కాంగ్రెస్ పార్టీకి 6 మంది కౌన్సిలర్లు విజయం సాధించగా బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఐదుగురు కౌన్సిలర్ అభ్యర్థులు విజయం సాధించారు. అంతేకాక బిజెపి పార్టీ తరపున పోటీ చేసిన నాలుగు కౌన్సిలర్ అభ్యర్థులు విజయం సాధించారు. విజయం సాధించిన కౌన్సిలర్ అభ్యర్థుల వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

**కాంగ్రెస్ పార్టీ తరపున గెలిచినవారు**

నర్సాపూర్ మున్సిపల్ పరిధిలోని 1వ వార్డు నుంచి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి నరసమ్మ, తన సమీప బీఆర్ఎస్ అభ్యర్థి పై 252 ఓట్లతో గెలుపొందారు,

రెండో వార్డ్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సుధీర్ గౌడ్ తన సమీప బిజెపి అభ్యర్థి పై 212 ఓట్ల తో, మూడో వార్డు కాంగ్రెస్ అభ్యర్థి ఆఫ్రిన్ తన సమీప బీఆర్ఎస్ అభ్యర్థి 585 భారీ మెజార్టీతో, ఐదవ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి మాచినూరి లక్ష్మీ రాజు యాదవ్ తన సమీప బీజేపీ అభ్యర్థి పై 202 ఓట్లతో, ఆరో వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఇలియాస్ తన సమీప బీఆర్ఎస్ అభ్యర్థి పై 59 ఓట్ల మెజార్టీతో, 14వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ సరళఆంజనేయులు గౌడ్ తన సమీప బీఆర్ఎస్ అభ్యర్థిపై 154 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు.

**బిఆర్ఎస్ పార్టీకి చెందిన ఐదు మంది గెలుపొందిన వివరాలు**

నర్సాపూర్ మున్సిపల్ పరిధిలోని ఏడో వార్డు బీఆర్ఎస్ అభ్యర్థి మొయిజుద్దీన్ తన సమీప కాంగ్రెస్ అభ్యర్థి పై 17 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు, 9వ వార్డు బిఆర్ ఎస్ అభ్యర్థి సునీత బాల్ రెడ్డి తన సమీప కాంగ్రెస్ అభ్యర్థిపై 168 ఓట్లతో పదవ వార్డులో బీఆర్ఎస్ అభ్యర్థి కండేల రాజు తన సమీప కాంగ్రెస్ అభ్యర్థి పై 74 ఓట్ల తో, 12వ వార్డు బిఆర్ఎస్ అభ్యర్థి షేక్ సమీనా బేగం హుస్సేన్ తన సమీప కాంగ్రెస్ అభ్యర్థిపై 148 ఓట్ల తో, 15వ వార్డు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పంబల్ల లలిత బిక్షపతికి 253 ఓట్లు రాగా తన సమీప అభ్యర్థికి కాంగ్రెస్ అభ్యర్థికి 253 ఓట్లు వచ్చాయి. ఇద్దరికీ సమానంగా ఓట్లు రావడంతో అధికారులు టాస్ విధానంతో ఎంపిక చేయగా బీఆర్ఎస్ అభ్యర్థి పంబల్ల లలితా బిక్షపతి విజయం సాధించారు.

**బిజెపి అభ్యర్థుల వివరాలు**

నర్సాపూర్ మున్సిపల్ పరిధిలోని నాలుగు వార్డులో బిజెపి పార్టీకి చెందిన కౌన్సిలర్ అభ్యర్థులు విజయం సాధించారు నాలుగో వార్డు నుంచి బిజెపి బలపరిచిన అభ్యర్థి రాజమణి మురళీధర్ యాదవ్. తన సమీప కాంగ్రెస్ అభ్యర్థిపై 188 ఓట్లతో విజయం సాధించగా 8వ వార్డు బిజెపి అభ్యర్థి చింతకుంట శ్రీకాంత్ తన సమీప బీఆర్ఎస్ అభ్యర్థి పై 105 ఓట్లతో, 11వ వార్డు బిజెపి పార్టీ అభ్యర్థి నిరంజన్ తన సమీప బిఆర్ఎస్ అభ్యర్థిపై 56 ఓట్లతో, 13వ వార్డు బిజెపి అభ్యర్థి బుచ్చేష్ యాదవ్ తమ సమీప బీఆర్ఎస్ అభ్యర్థిపై 180 ఓట్ల తో విజయం సాధించారు. ఈ సందర్భంగా నర్సాపూర్ మున్సిపల్ ఎన్నికల్లో ఏ ప్రధాన పార్టీకి కూడా సరైన మెజారిటీ రాలేదు. ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా డిఎస్పి నరేందర్ గౌడ్, నర్సాపూర్ సిఐ జాన్ రెడ్డి, ఎస్ఐ రంజిత్ రెడ్డిల ఆధ్వర్యంలో పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు. ఈ సందర్భంగా కౌంటింగ్ ప్రశాంతంగా సజావుగా సాగింది.

## బిఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

### 38వ వార్డులో సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన కౌన్సిలర్ ధర్మవరం బ్రహ్మం

**ప్రజాపక్షం/ సిద్దిపేట :** బిఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని మున్సిపల్ కౌన్సిలర్ ధర్మవరం బ్రహ్మం అన్నారు.సిద్దిపేట మున్సిపాల్టీ పరిధిలోని 38వ వార్డు 20 లక్షల సిసి రోడ్డు పనులకు ధర్మవరం బ్రహ్మం వార్డు ప్రజలతో కలసి శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ మంత్రి హరీష్‌రావు సహకారంతో వార్డులో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు.వార్డు పరిధిలోని నెలకొన్న దాదాపు అనేక సమస్యలను పరిష్కరించినట్లు తెలిపారు. మిగిలి ఉన్న పనులను సైతం త్వరితగతిన పూర్తి చేసేందుకు కృషిచేస్తానన్నారు. పట్టంలోని 38 వ వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషిచేస్తానన్నారు. ఈకార్యక్రమంలో చొప్పదండి సత్యనారాయణ, ములుగు కృష్ణమూర్తి, దొంతుల రమేశ్, గాడిపల్లి మధు, అనంతోజి నర్సింహాచారి, గొల్ల బాల్‌లింగం, గుండెబోయిన కిరణ్, సంతోష్, అప్పయ్య, వెంకటేశ్, సందిరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వర్ధన్నపేటలో హైడ్రామా

**వర్ధన్నపేట/ప్రజా పక్షం:** వర్ధన్నపేట మున్సిపాలిటీలో రాజకియ వేడి ఒక్కసారిగా రణక్షేత్రాన్ని తలపించింది 5వ వార్డులో విజయం సాధించిన స్వతంత్ర అభ్యర్థి శోభారాణి రాజేందర్‌ను కాంగ్రెస్ నాయకులు, తండావాసులు చేపట్టిన ఆందోళన తీవ్ర ఉద్రిక్తతకు దారి తీసింది. మున్సిపల్ రాజకీయాల్లో కీలకంగా మారిన 5వ వార్డు స్వతంత్ర అభ్యర్థి శిభారాణిని, స్థానిక ఎమ్మెల్యే అనుచరులు బలవంతంగా తీసుకెళ్లారని తండావాసులు ఆరోపిచారు. ఈ క్రమంలో తమపై భౌతిక దాడులకు పాల్పడ్డారని ఆగ్రహం వ్యక్తం చేస్తూ, బాధితులు ఒంటినిండా గాయాలతో రోడ్డుపైకి వచ్చి నిరసన తెలిపారు. ఈ రాస్త రోకోతో వరంగల్ ఖమ్మం జాతీయ రహదారిపై తండావాసులు బైఠాయించడంతో గంటన్నర పాటు ట్రాఫిక్ పూర్తిగా నిలిచి పోయింది. దాదాపు 5 కిలోమీటర్ల మేర వాహనాలు బారులు తీరడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఇంత జరుగుతున్నా పోలీసులు ప్రేక్షక పాత్ర పోషించారని, పరిస్థితిని అదుపు చేయడంలో విఫలమయ్యారని ఆందోళన కారులు మండిపడ్డారు. గెలిచిన అభ్యర్థులని ప్రలోభాలకు గురిచేయడమే కాకుండా, వినకపోవడంతో కిడ్నాప్‌కు పాల్పడ్డారని, అడ్డుకున్న మాపై ఎమ్మెల్యే అనుచరులు దాడులు చేశారని బాధిత తండావాసులు ఆరోపించారు.

## కాంగ్రెస్‌కి విజయాన్ని అందించిన ప్రజలకు ధన్యవాదాలు: ఎమ్మెల్యే

**ప్రజాపక్షం/భూపాలపల్లి :**భూపాలపల్లి మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అఖండ విజయాన్ని అందించిన పట్టణంలోని 30వార్డుల ప్రజలకు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈమేరకు మంజూరునగర్ లోని ఎమ్మెల్యే గారి క్యాంప్ కార్యాలయం నుండి వీడియో సందేశాన్ని మీడియాకు విడుదల చేశారు. ఈ విజయం కాంగ్రెస్ కార్యకర్తల శ్రమకు ఫలితమన్నారు. రెండేళ్ల ప్రజాపాలన, సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజలు ఈ తీర్పు ద్వారా తమ సంపూర్ణ ఆమోదం తెలిపారని అన్నారు. ఈ గెలుపు తమ బాధ్యతను మరింత పెంచిందన్నారు. రాబోయే రోజుల్లో సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో భూపాలపల్లి మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి, రాష్ట్రంలోనే నంబర్ వన్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే అన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించిన పట్టణ ప్రజలకు ధన్యవాదాలు

**ప్రజాపక్షం/భూపాలపల్లి:**మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను ఆశీర్వదించి, గెలిపించిన భూపాలపల్లి పట్టణ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బట్టు కర్ణాకర్ తెలిపారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రజలు చూపిన విశ్వాసం, నమ్మకం కాంగ్రెస్ పార్టీపై ఉన్న ప్రజా మద్దతుకు నిదర్శనమన్నారు. అభ్యర్థుల విజయంలో కీలక భూమిక పోషించిన ప్రతి కార్యకర్తకు, నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో ప్రజల ఆశయాలకు అనుగుణంగా సాగుతున్న ప్రజా పాలన, అదేవిధంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పట్టణ అభివృద్ధి కోసం చేస్తున్న కృషిని ప్రజలు గుర్తించి ఓటు వేశారని హర్షం వ్యక్తం చేశారు. ప్రజల తీర్పుతో తమ బాధ్యత మరింతగా పెరిగిందని, రానున్న రోజుల్లో భూపాలపల్లి పురోగతికి, ప్రజల సంక్షేమానికి అంకితభావంతో కాంగ్రెస్ పార్టీ ముందుకు వెళ్తుందని తెలిపారు.

## బోధన్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ హవా

ప్రజాపక్షం/బోధన్: రాష్ట్ర మున్సిపాలిటీలో ఎన్నికలలో భాగంగా బోధన్ మున్సిపాలిటీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ తన సత్తాను చాటుకుంది. పట్టణంలోని 38వార్డులకు గాను కాంగ్రెస్ పార్టీ 17వార్డులను కైవసం చేసుకుంది. 12వార్డులు ఎంఐఎం, ఐదు వార్డులు బిఆర్ఎస్, మూడు వార్డులు బిజెపి, ఒక వార్డులో స్వతంత్ర అభ్యర్థి గెలుపొందారు. ఒకటవ వా ర్డులో లక్ష్మీ (కాంగ్రెస్), రెండో వార్డులో మీర్ గౌస్(కాంగ్రెస్), మూడో వార్డులో హర్షి అం జిమ్(ఎఐఎం), నాల్గో వార్డులో సమీనా(కాంగ్రెస్), ఐదో వార్డులో షేక్ సమీర్(ఎంఐఎం), ఆరో వార్డులో మొహమ్మద్ జహీర్(కాంగ్రెస్), ఏడవ వార్డులో ఇర్ఫానా పిర్దోస్(ఎంఐ ఎం), ఎనిమిదో వార్డులో రజియా బేగం(ఎంఐఎం), తొమ్మిదో వార్డులో దూలిపాల పాల్(కాంగ్రెస్), పదో వార్డులో ఎర్నాల పోశవ్వ(కాంగ్రెస్),11వ వార్డులో కొలిపాక రేణుక(బిజెపి),12వ వార్డులో మొహమ్మద్ అలీమోద్దీన్(ఎంఐఎం),13వ వార్డులో లంక రవి(కాంగ్రెస్),14వ వార్డులో బర్సు జ్యోతి(కాంగ్రెస్),15వ వార్డులో గుమ్మల అశోక్ రెడ్డి(బిఆర్ఎస్),16వ వార్డులో మద్దెల దివ్య(ఇండిపెండెంట్),17వ వార్డులో ఎండీ హనీఫ్(కాంగ్రెస్),18వ వార్డులో ఇలియాస్ అలీ(ఎంఐఎం),19వ వార్డులో ఆఫ్రిన్ బేగం(బిఆర్ఎస్),20వ వార్డులో ఆఫ్రిన్(కాంగ్రెస్), 21వ వార్డులో ముబీన్ అహ్మద్(బిఆర్ఎస్), 22వ వార్డులో మిద్దెల రామరాజు(కాంగ్రెస్),23వ వార్డులో సహన సుల్తానా(కాంగ్రెస్),24వ వార్డులో లక్ష్మీ (బిఆర్ఎస్),25వ వార్డులో తూము శరత్ రెడ్డి(కాంగ్రెస్),26వ వార్డులో అంకు దామోదర్(కాంగ్రెస్),27వ వార్డులో మొహమ్మద్ అన్సర్, అహ్మద్(ఎంఐఎం),28వ వార్డులో రహీమ బేగం( ఎంఐఎం) 29వ వార్డులో రాజులదేవి పూజిత(బిజెపి),30వ వార్డు వాలిద్దీన్(ఎంఐఎం),31వ వార్డులోఉజ్మా బేగం (ఎంఐఎం),32వ వార్డులోవసీమ సుల్తానా(ఎంఐఎం),33వ వార్డులో గుంత అబ్బవ్వ(బిజెపి),34వ వార్డు లోముషీర్ బాబా(బిఆర్ఎస్),35వ వార్డులో ము పద్మ (కాంగ్రెస్),36వ వార్డులో సబా బేగం(కాంగ్రెస్), 37వ వార్డులో ఆది నారాయణ(కాంగ్రెస్), 38వ వార్డులో ఖజా కౌసర్(ఎంఐఎం) లు మున్సిపల్ కౌన్సిలర్లుగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. బోధన్ మున్సిపాలిటీ చైర్మన్ పీఠం కాంగ్రెస్ పార్టీకి దక్కే అవకాశాలు ఉన్నప్పటికీ, ఇతర పార్టీల మద్దతు రాజకీయ వ్యవహాలు కీలకంగా మారే అవకాశం ఎక్కువగా కన్పిస్తుంది. ఎంఐఎం పార్టీ 12స్థానాల్లో గెలుపొందడంతో చైర్మన్ పొరానికి ఆ పార్టీ ప్రభావం ఎక్కువగా పడే అవకాశాలు కనిపిస్తున్నాయి. వెలువడిన ఫలితాలలో గెలుపొందిన అభ్యర్థులు సంబరాలు నిర్వహించారు.

## కౌంటింగ్ కేంద్రాన్ని పరిశీలించిన సిపి

ప్రజాపక్షం/బోధన్: బోధన్ పట్టణంలోని విజయ మేరీ పాఠశాలలో నిర్వహిస్తున్న ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియను జిల్లా పోలీస్ కమీషనర్ సాయి చైతన్య కౌంటింగ్ కేంద్రాల పరిసరాల్లో 163బిఎన్ఎస్ఎస్ (గతంలో సెక్షన్ 144కింద) నిషేద ఆజ్ఞలు విధించడం జరిగిందని , దీని ప్రకారం ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది గుమి కూడవద్దని అన్నారు. అభ్యర్థులు వారి ఎన్నికల ఏజెంట్లు కౌంటింగ్ ఏజెంట్లు, విధి నిర్వహణలో ఉన్న సిబ్బందిని మాత్రమే అనుమతించాలని, అందరూ తప్పనిసరిగా జిల్లా ఎన్నికల అధికారి జారీ చేసిన గుర్తింపు కార్డులు కలిగి ఉండాలని, ప్రతి ఒక్కరూ ఎన్నికల అధికారి జారీ చేసిన గుర్తింపు కార్డులు కలిగి ఉండాలని తదితర ఆదేశాలు ఇచ్చారు.

## జాన్కంపేట్ బస్టాండ్ అసాంఘిక కార్యక్రమాలకు అడ్డా

### లోనికి వెళ్లని బస్సులు.. పట్టించుకోని అధికారులు

### ఆగ్రహం వ్యక్తం చేస్తున్న స్థానికులు



ప్రజాపక్షం/ఎడపల్లి: ప్రయాణీకుల సౌకర్యార్థం నిర్మించిన బస్టాండ్ ఇప్పుడు దారి తప్పింది. ఎడపల్లి మండలంలోని జాన్కంపేట్ ఆర్టీసీ బస్టాండ్ ప్రస్తుతం ప్రయాణీకుల కోసం కాకుండా, అక్రమార్కుల అరాచకాలకు, అక్రమ పార్కింగ్‌లకు నిలయంగా మారింది. అధికారులు పట్టించుకోకపోవడంతో ఈ బస్టాండ్ అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మారిందని స్థానికులు మండిపడుతున్నారు.

### రోడ్డుపైనే ప్రయాణీకుల నిరీక్షణ..

గతంలో బస్సులు బస్టాండ్ ప్రాంగణంలోకి వచ్చి వెళ్లేవి. కానీ, ఇటీవల కాలంలో డ్రైవర్లు బస్సులను లోపలికి తీసుకెళ్లకుండా ప్రధాన రహదారిపైనే నిలిపి వేస్తున్నారు. దీని వల్ల వృద్ధులు, మహిళలు, విద్యార్థులు రోడ్డుపైనే గంటల తరబడి వేచి చూడాల్సి వస్తుంది. బస్టాండ్ ఖాళీగా ఉండటంతో అది కాస్తా ప్రైవేట్ వాహనాల పార్కింగ్‌కు వేదికైంది.

### మద్యం ప్రియుల రెస్ట్ రూమ్...

బస్టాండ్ ఆవరణలో ఆటోలను ఇష్టారాజ్యంగా పార్కింగ్ చేయడమే కాకుండా, కొందరు మద్యం ప్రియులు అక్కడే బాహాటంగా మద్యం సేవిస్తున్నారు. తాజాగా ఓ వ్యక్తి తన ఆటోను బస్టాండ్‌లో పార్క్ చేసి, మద్యం సేవించి అందులోనే నిద్రిస్తున్న దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యాయి. పట్టపగలే ఇలాంటి ఘటనలు జరుగుతుండటంతో స్థానికులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు.

### అధికారుల పర్యవేక్షణ కరువు..

గతంలో ఇక్కడ ఒక ఆర్టీసీ ఉద్యోగి ఉండి బస్సులు లోపలికి వచ్చేలా పర్యవేక్షించేవారు. కానీ ఇప్పుడు ఆ పర్యవేక్షణ పూర్తిగా కరువైంది. సిబ్బంది లేకపోవడమే అక్రమార్కులకు వరంగా మారిందని స్థానికులు ఆరోపిస్తున్నారు.

### స్థానికుల డిమాండ్....

ఆర్టీసీ ఉన్నతాధికారులు వెంటనే స్పందించి బస్టాండ్ ఆవరణలో తిరిగి సిబ్బందిని నియమించి ప్రయాణీకులకు భద్రత కల్పించాలని, అక్రమ పార్కింగ్‌లను, మద్యం సేవించే వారిని కట్టడి చేయాలని, ప్రతి బస్సు విధిగా బస్టాండ్ లోపలికి వచ్చేలా చూడాలని, అలాగే జాన్కంపేట్ బస్టాండ్‌ను ప్రక్షాళన చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు. లేనిపక్షంలో బస్టాండ్ ఉండి కూడా ప్రయోజనం లేదని, అసాంఘిక కార్యకలాపాలు మరింత పెరిగే ప్రమాదం ఉందని ప్రజలు హెచ్చరిస్తున్నారు.

## విధులు ముగించుకొని వస్తూ అనంత లోకాలకు..

### కాలువలో పడి సెక్యూరిటీ గార్డ్ మృతి



ప్రజాపక్షం/ఎడపల్లి: నిజామాబాద్ జిల్లా రెంజల్ గ్రామంలో విషాదం నెలకొంది. విధి నిర్వహణ ముగించుకొని ఇంటికి వస్తున్న ఓ యువకుడు ప్రమాదవశాత్తు కాలువలో పడి ప్రాణాలు కోల్పోయాడు. ఈ హృదయ విదారక ఘటన ఎడపల్లి మండలంలోని జాన్కంపేట్ గ్రామ శివారులో చోటుచేసుకుంది. ఘటన వివరాలు ఇలా ఉన్నాయి. రెంజల్ గ్రామానికి చెందిన గాండ్ల సతీష్(30) నిజామాబాద్ ప్రభుత్వ ఆస్పత్రిలో సెక్యూరిటీ గార్డ్‌గా పని చేస్తున్నాడు. గురువారం రాత్రి తన విధులను ముగించుకొని సతీష్, మరోక వ్యక్తితో కలిసి బైక్‌పై ఇంటికి బయలుదేరాడు. ఈ క్రమంలో జాన్కంపేట్ శివారులోని నిజాంసాగర్ డిస్ట్రిబ్యూటరీ కెనాల్ వద్దకు చేరుకోగానే, బైక్ నియంత్రణ తప్పి ఒక్కసారిగా కాలువలోకి దూసుకెళ్లింది. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే అప్రమత్తమై ఎడపల్లి పోలీసులకు సమాచారం అందించారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు, సతీష్‌ను కాలువ నుంచి బయటకు తీసి చికిత్స నిమిత్తం బోధన్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అయితే అప్పటికే సతీష్ మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. ఉద్యోగం చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్న యువకుడు ఇలా అకాల మరణం చెందడంతో రెంజల్ గ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది. సతీష్ మృతి వార్త తెలిసిన కుటుంబ సభ్యులు, బంధువులు కన్నీరుమున్నీరవుతున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన ఎడపల్లి పోలీసులు దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు.

## విద్యార్థులు ఒత్తిడి లేకుండా పరీక్షలు రాయాలి

### విద్యాశాఖ ఆర్జేడీ సత్యనారాయణ రెడ్డి

ప్రజాపక్షం/ఎడపల్లి: వార్షిక పరీక్షలు సమీపిస్తున్న తరుణంలో విద్యార్థులు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా ఆత్మ విశ్వాసంతో పరీక్షలకు సిద్ధం కావాలని వరంగల్ విద్యాశాఖ ప్రాంతీయ సంచాలకులు సత్యనారాయణ రెడ్డి విద్యార్థులకు సూచించారు. శుక్రవారం ఆయన నిజామాబాద్ జిల్లాలోని పలు పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. శుక్రవారం ఆర్జేడీ సత్యనారాయణ రెడ్డి ఎడపల్లి మండలంలోని జాన్కంపేట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను, అలాగే రెంజల్ మండలంలోని తాడ్ బిలోలి జడ్పీహెచ్ఎస్ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన తరగతి గదులకు వెళ్లి విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించారు. పదో తరగతి విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడిన ఆయన, పరీక్షల సమయంలో పాటించాల్సిన మెళకువలను వివరించారు. పరీక్షలంటే భయం వదిలేసి, ప్రణాళికబద్ధంగా చదవాలని, ఒత్తిడితో ఉండకూడదని సూచించారు. వెనుకబడిన విద్యార్థులపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వారికి అర్థమయ్యే రీతిలో సిద్ధం చేసి ఉత్తమ ఫలితాలు సాధించేలా కృషి చేయాలని ఆదేశించారు. అనంతరం జాన్కంపేట్ పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని ఆయన స్వయంగా పరిశీలించారు. ప్రభుత్వం నిర్ణయించిన మెను ప్రకారం ప్రతిరోజు రుచి కరమైన, పోషక విలువలు కలిగిన భోజనాన్ని విద్యార్థులకు అందించాలని నిర్వాహకులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, విద్యాశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## వార్డు అభివృద్ధి కొరకు కృషి చేస్తా

ప్రజాపక్షం/బోధన్: మున్సిపల్ ఎన్నికలలో బోధన్ పట్టణ శక్కర్ నగర్, నర్సాపూర్ నాలుగో వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సమీనా మన్నన్ గెలుపొందారు. ఈ సందర్భంగా తన కాంగ్రెస్ పార్టీ గుర్తు చేయి గుర్తుకు ఓటు వేసి గెలిపించిన ప్రతి ఒక్కరికీ వార్డు ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.

## నిజామాబాద్ మునిసిపల్‌లో బిజెపికి బ్రహ్మారథం

ప్రజాపక్షం / నిజామాబాద్ అర్బన్ : నిజామాబాద్ మునిసిపల్ ఎన్నికలలో భారతీయ జనతా పార్టీకి 28 స్థానాలతో మొదటి స్థానంలో ఉంది. జాతీయ కాంగ్రెస్ పార్టీకి 19 స్థానాలు, దానికి రెండవ స్థానంలో ఏఐఎంఐఎం 12 స్థానాలకు మూడో స్థానంలో భారత రాష్ట్ర సమితి బిఆర్ఎస్ పార్టీకి ఒక్కస్థానం దక్కింది. అత్యధిక స్థానాలు సాధించిన భారతీయ జనతా పార్టీకి మునిసిపల్‌చైర్మన్‌పదవి దక్కే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. దీంతో నగరంలో భారతీయ జనతా పార్టీ శ్రేణులు భారత్ మాతాకీ జై అన్న నినాదాలతో నిజామాబాద్ పాలిటెక్నిక్ కళాశాల చుట్టు పక్కల పరిసర ప్రాంతాలు మారుమోగాయి.

## పారిశుద్ధ్య పనులు

ప్రజాపక్షం/కమ్మర్‌పల్లి : మండల కేంద్రంలోని గాంధీనగర్ కాలనీ లోని 14వ వార్డులో శుక్రవారం జెసిబితో మురికి కాలువ కందకాన్ని సర్పంచ్ కొత్తపల్లి హారిక అశోక్, ఉపసర్పంచ్ కొత్తపల్లి అశోక్ పారిశుద్ధ్య పనులను చేయించారు. తమ వార్డులో మురికినీరు పారుదల కోసం కాలనీవాసులు సర్పంచ్ దృష్టికి తీసుకరాగా తక్షణమే స్పందించిన సర్పంచ్ జెసిబి సాయంతో కందకాన్ని తీయించి మురికి కాలువ నీటిపారుదలకు పనులను దగ్గరుండి చేయించి మాట్లాడారు. నిధులు రాగానే డ్రైనేజీ నిర్మించి సమస్యను పరిష్కరిస్తానన్నారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు మామిడి అక్షయ్, కాలనీవాసులు వేముల పవన్, సాయన్న పాల్గొన్నారు.

## మహాశివరాత్రికి.. ముస్తాబవుతున్న శివాలయాలు

ప్రజాపక్షం / నందిపేట్ : నందిపేట్ మండలంలో అన్ని గ్రామాలలో శివాలయాలు మహాశివరాత్రి ఉత్సవాలకు ముస్తాబవుతున్నాయి. రంగు రంగు దీపాలతో గ్రామాభివృద్ధి కమిటీలు అలంకరిస్తున్నాయి. అన్నదాన సత్రానికి సన్నాహాలు చేస్తున్నాయి. రేపటి నుండి యజ్ఞాలు పూజలు నిర్వహిస్తున్నారు. నందిపేట్ మండలంలో కేదారేశ్వర ఆశ్రమంలో శుక్రవారం మహాశివరాత్రి వేడుకలలో బాగంగా పూజలు జరిగాయి. 108 యజ్ఞం వేదికలలో 108 జంటలు పూజలు నిర్వహించారు. ప్రతిరోజు ప్రవచనాలు శివరాత్రి పర్వదినం వరకు జరుగుతాయని కేదారనంద స్వామి తెలిపారు.

## ఆర్మూర్ మున్సిపల్ కాంగ్రెస్ కైవసం

ప్రజాపక్షం/ఆర్మూర్ : మున్సిపల్ పీఠాన్ని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. దీంతో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు వార్డులో పటాకులు పేల్చుతూ సంబరాలు చేసుకున్నారు. మున్సిపాలిటీలో 36 వార్డు స్థానాలుండగా 19 కౌన్సిల్ స్థానాలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోగా బీజేపీ 8 స్థానాల్లో బీఆర్ఎస్ 5 స్థానాల్లో ఎంఐఎం ఒక స్థానాన్ని కైవసం చేసుకోగా స్వతంత్ర అభ్యర్థులు ముగ్గురు గెలిచారు. చైర్మన్ పీఠాన్ని ఆశించిన హేమాహేమీలు ఓడిపోవటం ఆర్మూర్‌లో హాట్ టాపిక్‌గా మారింది. విశ్వసనీయ సమాచారం ప్రకారం ఆర్మూర్ మున్సిపల్ చైర్‌పర్సన్‌గా తిరుమల సుమన్‌కే ఎక్కువగా అవకాశాలున్నట్లు తెలిసింది.

## మహాశివరాత్రి ఉత్సవాలకు ముస్తాబైన ఆలయాలు

ప్రజాపక్షం/ఎడపల్లి: మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఎడపల్లి మండలంలోని పలు గ్రామాల్లో గల శివాలయాలు అందంగా ముస్తాబయ్యాయి. ఎడపల్లిలో ఆదేశ లింగం ఆలయం, కుర్నాపల్లిలో ఉమామహేశ్వర ఆలయం, జాన్కంపేట్ గ్రామంలోని స్వయంభూ శివాలయం, గ్రామ శివారులోని శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి ఆలయం వద్ద గల ఉప శివాలయం, ఠాణాకలాన్ గ్రామ శివారులో గల ఆలయంతో పాటు వడ్డేపల్లి గ్రామ శివారులో గల శివాలయాలు శివరాత్రికి భక్తులతో కిటకిటలాడనున్నాయి. శివరాత్రి మరుసటి రోజు అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు వారు పేర్కొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

## కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ కొనసాగిన ఓట్ల లెక్కింపు

ప్రజాపక్షం/నిజామాబాద్ : మున్సిపల్ ఎన్నికలలో కీలకమైన ఓట్ల లెక్కింపు ప్రక్రియ జిల్లాలో ప్రశాంతంగా కొనసాగింది. జిల్లాలోని నగరపాలక సంస్థతో పాటు ఆర్మూర్, బోధన్, భీమ్‌గల్ మున్సిపాలిటీల పరిధిలో పోలైన ఓట్లను సంబంధిత కౌంటింగ్ కేంద్రాల్లో కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ శుక్రవారం లెక్కింపు జరిపారు. మున్సిపల్ కార్పోరేషన్ కౌంటింగ్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో కొనసాగగా బోధన్ మున్సిపల్ కౌంటింగ్ విజయ మేరీ హైస్కూల్‌లో ఆర్మూర్ మున్సిపల్ ఓట్ల లెక్కింపు ఆర్మూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో, భీమ్‌గల్ మున్సిపాలిటీ ఓట్లను భీమ్‌గల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలోకొనసాగింది. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ త్రిపాఠి నేతృత్వంలో అదనపు కలెక్టర్ కిరణ్‌కుమార్, సబ్‌కలెక్టర్లు వికాస్ మహాతో, అభిగ్యాన్ మాల్వియ, ఎన్నికల అబ్జర్వర్ సత్యనారాయణరెడ్డి, నగరపాలక సంస్థ కమీషనర్ దిలీప్ కుమార్ ఇతర జిల్లా అధికారులు కౌంటింగ్ ప్రక్రియను నిశిత పర్యవేక్షణ జరిపారు. ఉదయ 7 గంటల నుండే కౌంటింగ్ కోసం సన్నాహాలు చేపట్టారు. ఎన్నికల పరిశీలకులు, అబ్జర్వర్ల వారి ఏజెంట్ల సమక్షంలో కలెక్టర్ నేతృత్వంలో కౌంటింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ నిర్వహించి ఆ జాబితా ప్రకారంగా సిబ్బందిని ఆయా వద్ద ఓట్ల లెక్కింపు బాధ్యతలు కేటాయించారు.